తుంగతుర్తి, వెలుగుపల్లి గ్రామపంచాయతీలను అకస్మిక తనిఖీ



నవతెలంగాణ-తుంగతుర్తి

మండలపరిధిలోని తుంగతుర్తి, వెలుగుపల్లి గ్రామపంచాయతీలను ఆకస్మికంగా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.శిరీష శుక్రవారం తనిఖీ చేశారు. కలెక్టర్ ఆదేశానుసారం తుంగతుర్తి మండలంలోని తుంగతుర్తి, వెలుగుపల్లి గ్రామపంచాయతీ రికార్డులను, ఈజీఎస్ రికార్డులను,అంగన్వాడీ సెంటర్,మనఊరు-మనబడిలో ఎంపికైన ప్రాథమిక,ఉన్నత పాఠశాలలను సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భీమ్‌సింగ్‌నాయక్, పంచాయతీ కార్యదర్శులు నాగు,భీమారెడ్డి తదితరులు ఉన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

శనివారం 18 మార్చి 2023

ఐదోతరగతి ప్రవేశాలకు దరఖాస్తులు

నవతెలంగాణ- ఆలేరుటౌన్

తెలంగాణా రాష్ట్ర గురుకుల పాఠశాలల్లో ఐదవ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకునేందుకు చివరి గడువు 20 వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని గురుకుల పాఠశాల జిల్లా అధికారిని రజని ,కళాశాల ప్రిన్సిపాల్ సునీత శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరానికి ఐదోతరగతి లో ప్రవేశం కోసం ఏప్రిల్ 23 న ఉదయం 11 .00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ముస్లీం మైనార్టీ రుణాల్లో కోత

- సూర్యాపేట జిల్లాలో మైనార్టీ రుణాల దరఖాస్తులు 3126
- మండలానికి1, 2 యూనిట్లు మాత్రమే కేటాయింపు
- లక్ష, రెండు లక్షల యూనిట్లుగా మంజూరు
- జిల్లావ్యాప్తంగా లక్ష రూపాయల రుణంలో 69 రెండు లక్షల యూనిట్‌లో 69
- కేటాయింపుమండలాల్లో ఎంపీడీవోల లాగిన్‌లో పెండింగ్
- అర్హులందరికీ రుణాలివ్వాలని లబ్దిదారుల విన్నపం

ముస్లిం మైనారిటీ రుణాల్లో ఏడాదికి కోత పెడుతుండటంతో లబ్దిదారులు ఆవేదనకు గురువుతున్నారు. చదువుకు తగ్గ ఉద్యోగాలు కల్పించకపోగా.ఉపాధి లేక చిరువ్యాపారం చేసుకుందామంటే రుణాలు అందడం లేదని వాపోతున్నారు.ఒక్కో మండలంలో వందలాది మంది రుణాల కోసం దరఖాస్తులు చేసుకుంటే కేవలం ఒకటి రెండు యూనిట్లు మాత్రమే కేటాయిస్తుండటంతో మిగిలిన వారికి నిరాశ తప్పడం లేదు. యూనిట్లతో సంబంధం లేకుండా దరఖాస్తు చేసుకున్నవారందరికీ రుణాలు ఇవ్వాలని కోరుతున్నారు. ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం ఎన్నో చేస్తున్నామని చెబుతున్నా ఒక్కొక్క మండలానికి నలుగురు, ఐదుగురికి మాత్రమే సబ్సిడీతో కూడిన రుణాలను అందజేయనున్నారు.

నవతెలంగాణ -సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలోని అన్నిమండలాల్లోనూ గత నెల జనవరి ఐదో తేదీ వరకు మైనార్టీ రుణాల కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించింది.మైనారిటీ కార్పొరేషన్ నుండి రుణాలను పొందాలని ఎన్నో ఏండ్ల నుండి ఆశలతో ఉన్న ముస్లిం మైనారిటీలు హడావిడి చేసి మీ సేవ కేంద్రాల నుండి ఆదాయం సర్టిఫికెట్లను పొంది దరఖాస్తులను చేసుకున్నారు.

లక్ష, రెండు లక్షల యూనిట్లుగా మంజూరు.

లక్ష రూపాయల రుణానికి 80 శాతం ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వనుండగా.20 శాతం బ్యాంకులు లేక స్వతహాగా డబ్బులు బ్యాంకులతో నిమిత్తం లేకుండా చెల్లించుకునే వెసులుబాటు కల్పించారు.2 లక్షల రుణానికి 70 శాతం ప్రభుత్వ సబ్సిడీ మిగతా 30 శాతం బ్యాంకుకుసంబంధం లేకుండా కార్పొరేషన్ చెల్లిస్తే లక్ష, రెండు లక్షల చెక్కును అందజేయనున్నారు.ఇంత వరకు బాగా ఉన్నా,రుణాల కేటాయింపు పట్ల లబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒక్కో మండలానికి 6 మూడు నుంచి నాలుగు మాత్రమే కేటాయిస్తుండటంతో మిగతా వారికి ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు.

జిల్లాలోని హుజూర్ నగర్ నియోజ కవర్గంలో తొమ్మిది మండలాల్లోని గరిడేపల్లి 93, నేరేడుచర్ల 33, పాలకీడు 73, మట్టపల్లి 44, హుజూర్ నగర్ 78, చింతలపాలెం 68, మేళ్లచెరువు 67, హుజూర్నగర్ అర్బన్ 39, నేరేడుచర్ల అర్బన్ 49, మంది ముస్లిం మైనారిటీలు రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు.

కోదాడ నియోజకవర్గంలో ఏడు మండలాలలోని కోదాడ 190, కోదాడ అర్బన్ 500, మునగాల 141, చిలుకూరు 96, నడిగూడెం 133, మోతే 37, అనంతగిరి 47 మంది ముస్లింలు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో ఐదు మండలాల్లో సూర్యాపేట 230, ఆత్మకూర్ (ఎస్) 53, చివ్వెంల 121, పెన్ పహాడ్ 45, సూర్యాపేట అర్బన్ 299 మంది ముస్లిం మైనార్టీలు దరఖాస్తు చేసుకున్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాలలో నాగారం 45, తిరుమలగిరి 46, తిరుమలగిరి అర్బన్ 40, తుంగతుర్తి 68, మద్దిరాల 31, నూతనకల్ 12, జాజిరెడ్డిగూడెం 24, మంది ముస్లిం మైనార్టీలు దరఖాస్తులు చేసుకోగా ఇందులో ఎంపీడీవోల లాగిన్ లో పెండింగ్ ఉన్నాయి. కొన్ని మున్సిపాల్టీ పరిధిలో పెండింగ్‌లో ఉన్నాయి. వెంటనే వాటిని పరిశీలించి ముస్లిం మైనారిటీలకు రుణాలు అందజేయాలని ముస్లిమ్స్ మైనారిటీలు కోరుతున్నారు.

జిల్లాలోని 28 మండలల్లో మొత్తం 3126 మంది నిరుద్యోగులు వ్యాపారం చేసుకోవడానికి మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. కానీ రుణాలు మాత్రం 100 నుంచి 138 మందికి అందనున్నాయి.ప్రభుత్వాల ద్వారా వచ్చే సబ్సిడీ రుణాలు తీసుకొని చిరు వ్యాపారం పెట్టుకొని కుటుంబాలను పోషించుకుందామనుకుంటే కేవలం నలుగురైదుగురికి రుణాలు కేటాయిస్తూ చేతులు దులుపుకుంటున్నారని వాపోతున్నారు. ఎన్నో అశాలతో దరఖాస్తులు చేసుకుంటే సబ్సిడీ రుణాలు అందని ద్రాక్ష గానే మిగిలిపోతున్నాయని కుమిలిపోతున్నారు. తమకు బ్యాంకులు అనేక కొర్రీలు పెడుతున్నాయని ముస్లిం మైనార్టీలను ఓటు బ్యాంకుగా చూడకుండా దరఖాస్తు చేసుకున్నవారిలో అర్హులను గుర్తించి అందరికీ రుణాలు ఇవ్వాలని ముస్లింలు కోరుతున్నారు.

త్వరలోనే రుణాలు అందజేస్తాం

జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి.విజయేందర్ రెడ్డి



జిల్లాలో ముస్లిం మైనార్టీ సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులని గుర్తించి రుణాలు మంజూరు చేస్తాం. ముస్లిం మైనార్టీ రుణాల కోసం జిల్లా వ్యాప్తంగా 3126 దరఖాస్తు చేసుకోగా అందులో లక్ష రూపాయలు యూనిట్ కు 69, రెండు లక్షల రూపాయల రుణం కోసం 69 మందిని అర్హులుగా గుర్తించాం. త్వరలోనే వారికి రుణాలు అందజేయన్నాం.

టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ పై సమగ్ర విచారణ జరపాలి

- అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్



నవతెలంగాణ -భువనగిరిరూరల్

అసిస్టెంట్ ఇంజనీర్ ఏఈ ప్రశ్నా పత్రాల లీకేజీలో టీఎస్‌పీఎస్‌సీ తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, సమగ్ర విచారణ జరిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ డిమాండ్‌చేశారు. శుక్రవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాదిమంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఆశతో ఎదురుచూస్తున్నారన్నారు. హాస్టల్లో ఉంటూ కోచింగ్‌లకు లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ నానా ఇబ్బందులు పడ్డ నిరుద్యోగులకు ఈ ఘటన తీవ్ర నష్టదాయకమని ఆందోళన వ్యక్తం చేశారు. అందరికీ మనస్తాపం కలిగించిందని పేర్కొన్నారు. విచారణ కోసం ఏర్పాటు చేయబడ్డ సిట్ ఎనిమిది మంది నిందితులను రిమాండ్‌కు పంపడంతోనే సరిపెట్టకుండా నియామకాల విషయంలో ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన టీఎస్‌పీఎస్‌సీ చైర్మెన్, కార్యదర్శి, మొత్తం సభ్యులపై చర్యలు తీసుకోవాలని, పేపర్ల పరీక్షలను రద్దుచేసి మళ్లీ పరీక్షలు నిర్వహించాలని కోరారు. పేపర్ లీకేజీలో టీఎస్‌పీఎస్‌సీ ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని తెలిపారు. డిపార్ట్‌మెంట్ వ్యవహారాలు, పరీక్ష పేపర్లు, కీలకమైన పాస్‌వర్డ్ కమిషన్ లేదా చైర్మెన్, సెక్రెటరీలకు మాత్రమే తెలుస్తాయని వివరించారు. రహస్య విభాగంలోకి ఇతర సెక్షన్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఎలా ప్రవేశించారో చెప్పాలని డిమాండ్ చేశారు. యూజర్ ఐడీ , పాస్‌వర్డ్‌లు వారి చేతికి ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఇప్పటికే గ్రూప్-1 పరీక్ష పేపర్లు కూడా లీక్ అయినట్టుగా వస్తున్న వార్తలపై టీఎస్‌పీఎస్‌సీ పూర్తి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్రమాలకు పాల్పడ్డ నిందితులను ఎంతటి వారైనా కఠినంగా శిక్షించి ,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

లైంగికదాడి కేసులో యువకునికి 20 ఏండ్ల జైలు శిక్ష

- రూ.2 వేల జరిమానా

నవతెలంగాణ-చివ్వెంల

లైంగికదాడికి పాల్పడిన యువకునికి 20 ఏండ్ల జైలుశిక్షతో పాటు రూ.2 వేల జరిమానాను కోర్టు విధించిందని ఎస్పీ రాజేంద్రప్రసాద్ తెలిపారు.శుక్రవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం..చివ్వెంల మండలపరిధిలోని కుడకుడ గ్రామంలో 2020 సంవత్సరం అక్టోబర్ నెల 7వ తేదీన మైనర్ బాలికపై లైంగికదాడి జరిగిందని బాధితురాలి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు.చివ్వెంల మండలం కుడకుడ గ్రామానికి చెందిన సట్టు రాజు(20)ఈ ఘాతుకానికి పాల్పడినట్టు గుర్తించి పోలీస్‌స్టేషన్‌లో ఫోక్సో చట్టం-2012, నేరం సంఖ్య 252/2020 ప్రకారం నిందితుడిపై కేసు నమోదైంది.ఈ ఘటనకు సంబంధించి దర్యాప్తు అధికారులు అప్పటి సూర్యాపేట డీఎస్పీ మోహన్‌కుమార్, చివ్వెంల ఎస్ఐ లోకేష్ విచారణ జరిపి నిందితునిపై నేరాభియోగ పత్రాలను కోర్టుకు దాఖలు చేశారు.దీనిపై పూర్తి సాక్ష్యాధారాల ప్రకారం సాక్షులను, బాధితులను విచారించిన 1వ అదనపు సెషన్ జిల్లా కోర్టు న్యాయమూర్తి ప్రేమలత నిందుతుడు సట్టు రాజు నేరానికి పాల్పడినట్లు నిర్ధారించారు.నేరస్తునికి 20 సంవత్సరాల జైలు శిక్ష, 2 వేల రూపాయల జరిమానా విధించారు.భాదితురాలికి రూ.5 లక్షల పరిహారం కూడా ప్రభుత్వం నుండి మంజూరు చేయాలని తీర్పునిచ్చారు.ఈ కేసులో శిక్షణ పడడంలో బాగా పనిచేసిన చేసిన సూర్యాపేట డీఎస్పీ పరికే నాగభూషణం, సూర్యాపేట రూరల్ సర్కిల్ సీఐ సోమనారాయణ్ సింగ్, చివ్వెంల ఎస్సై విష్ణుమూర్తిలను, కోర్టు పీపీ త్యాగరాజు, కోర్టు డ్యూటీ సిబ్బందిని, చివ్వెంల పోలీసు సిబ్బందిని, భోరోసా సెంటర్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.



క్షయకు పౌష్టికాహారం ఎంతో అవసరం

నవతెలంగాణ-మునగాల

పౌష్టికాహారంతో క్షయ వ్యాధిని జయించవచ్చని రేపాల వైద్యాధికారి యోల్లా శ్రీశైలం, టీబి నోడల్ పర్సన్ లింగం రామకృష్ణ తెలిపారు.శుక్రవారం మండలంలోని నర్సింహులగూడెంలో క్షయ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తి దగ్గినప్పుడు తుంపర్ల ద్వారా వచ్చే బ్యాక్టీరియా ఒకరి నుంచి ఒకరికి వ్యాపించి టీబీ జబ్బుగా మారుతుందని చెప్పారు.వారానికి మించి దగ్గు, ఆయాసం దగ్గుతో కూడిన కళ్లె పడడం, రాత్రిపూట జ్వరం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్య సిబ్బందికి తెలియజేసి ఆరోగ్య కేంద్రంలో క్షయ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.పౌష్టికాహార లోపంతో వ్యాధి నిరోధక శక్తి తగ్గి క్షయవ్యాధివ్యాప్తి చెందుతుందని తెలిపారు.ఈ వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారం కోసం ప్రభుత్వం నెలకు రూ.500 చొప్పున ఆరు నెలల పాటు రూ.3 వేలు అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వ్యాధి నివారణ పర్యవేక్షకుడు నిమ్మల వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం పావని ల్యాబ్ టెక్నీషియన్ స్వాతి, ఆశా కార్యకర్తలు సుధారాణి, మాణిక్యం పాల్గొన్నారు.

జన్మనిచ్చిన గ్రామాలకు సేవలందించేందుకు ముందుకు రావాలి

- నూకల వెంకట్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆస్పత్రిని ప్రారంభించిన మంత్రి జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

జన్మనిచ్చిన గ్రామాలను ఎవరూ కూడా మరవకూడదని, ఆ గ్రామ ప్రజలకు సేవలందించేందుకు ముందుకు రావాలని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకంట్ల జగదీశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని కొత్తగూడెం గ్రామంలో నూకుల వెంకట్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆస్పత్రిని ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కరరావు, గాదరి కిషోర్, పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పుట్టి ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలలో, వ్యాపారాల్లో స్థిరపడిన వారు జన్మనిచ్చిన గ్రామాలకు సేవలు అందించాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలోనే ఎంతో ఆనందం ఉంటుందని చెప్పారు. సొంత ఖర్చులతో నూకల వెంకట్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆస్పత్రిని ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. ఆస్పత్రిలో వైద్యున్ని అందుబాటులో ఉంచడంతో పాటు ప్రాథమిక చికిత్స అందించేలా ఆస్పత్రిని ఏర్పాటు చేశారని వారి సేవా గుణాన్ని హర్షిస్తూ అభినందించారు. కొత్తగూడెం గ్రామ ప్రజలతోపాటు పరిసర గ్రామాల ప్రజల కోసం ఆస్పత్రిని ఏర్పాటు చేశారని ప్రజలు వైద్య సేవలు పొందాలన్నారు. ప్రభుత్వానికి తోడ్పాటుగా ఇలాంటి ఆస్పత్రులను ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగ్రోస్ కార్పొరేషన్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, ఎంపీపీ నూకల సరళ హనుమంతరెడ్డి, డీఎంహెచ్ఓ కొండల్‌రావు, చౌటుప్పల్ ఏసీపీ నూకల ఉదయ్‌రెడ్డి, ట్రస్ట్ చైర్మెన్ నూకల వెంకట్‌రెడ్డి, నూకలు గౌతమ్‌రెడ్డి, సర్పంచ్ శ్రీలత, ఎంపీటీసీ గురువయ్య, మాజీ సర్పంచ్ పీసీకే ప్రసాద్, సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీ మంచ్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతుల్లేకుండా విగ్రహాలను ప్రతిష్టిస్తే కఠిన చర్యలు

- రాచకొండ కమిషనరేట్ సీపీ రాజేష్ చంద్ర



నవతెలంగాణ -భువనగిరిరూరల్

జిల్లా పరిధిలో ఇటీవల కాలంలో కొంతమంది ఎటువంటి అనుమతులు లేకుండా విగ్రహాలను ప్రభుత్వ స్థలంలో పెట్టె ప్రయత్నం చేస్తున్నారు. వారందరిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రాచకొండ కమిషన్ రెడ్డి సీపీరాజేష్ చంద్ర ఉన్నారు. శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ రాచకొండ కమిషనరేట్ భువనగిరి జోన్‌లోని ప్రజలు ప్రభుత్వ స్థలంలో అనుమతులు లేకుండా ఎటువంటి విగ్రహాలను ఆవిష్కరించినా చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారందరిని పరిమిత కాలమైన ఏడాది పాటు సంబంధిత తహసీల్దార్ ముందు బైండోవర్ కూడా చేయనున్నట్టు తెలిపారు. గ్రామ పంచాయతీ తీర్మానం గాని పంచాయతీకార్యదర్శి గాని ప్రభుత్వ స్థలంలో విగ్రహాలను పెట్టమని అనుమతులు ఇవ్వడానికి అర్హులు కారని, కేవలం జిల్లా కలెక్టర్ మాత్రమే ఇందుకు అనుమతులు ఇవ్వవలసి ఉంటుందన్న విషయాన్ని గ్రహించాలని పేర్కొన్నారు.

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



నవతెలంగాణ-కోదాడరూరల్

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.శుక్రవారం కోదాడ మండలపరిధిలోని అల్వాలపురం గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా అనంతగిరి మండలంలోని వెంకట్రాంపురం గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు.అనంతరం రూ.10 లక్షలతో వ్యయంతో నిర్మించిన సీసీరోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు.గ్రామానికి సంబంధించిన వివిధ అనారోగ్య కారణాలతో కార్పొరేట్ స్థాయి వైద్యం చేయించుకున్న లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఏడుగురికి రూ.5 లక్షల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతే రోడ్లకు మహర్దశ వచ్చిందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రతి పల్లెపల్లెకు రోడ్లు రావడమే కాకుండా ప్రతి గ్రామంలోనూ అంతర్గత రోడ్లు కూడా వచ్చాయని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీలు చింతా కవిత రాధారెడ్డి, చుండూరు వెంకటేశ్వర్లు, సర్పంచులు శోభారాణి, శ్రీనివాసరావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి,ప్రసాద్‌రెడ్డి, శ్రవణ్, ఉపసర్పంచ్ పోతురాజు ఆదినారాయణ, ఎంపీడీవో విజయశ్రీ, కార్యదర్శి జానీపాషా, ఏఈ రాము,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

సందిగ్ధంలో నిరుద్యోగ యువత

- కొనసాగుతున్న లీకేజీల పర్వం
- రద్దయిన పలు పరీక్షలు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న అభ్యర్థులు
- జూన్ 11న గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఎన్నో పోరాటాలు...ఎంతోమంది నిరుద్యోగుల బలిదానం అనంతరం తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. తెలంగాణ రాష్ట్రం వచ్చాక స్వరాష్ట్రంలో తమ కలలను సహకారం చేసుకోవచ్చని నిరుద్యోగ యువత ఎంతో ఆశతో ఎదురు చూశారు. రాష్ట్ర ఏర్పాటు జరిగాక విడుదల చేసిన వివిధ ఉద్యోగాల నోటిఫికేషన్‌కు సన్నద్ధం కావడానికి గ్రామాలను విడిచి కుటుంబాలకు దూరంగా ఉంటూ రాత్రనకా..పగలనకా ఒకే పూట తింటూ కాలే కడుపుతో కన్నవారి కలలను నిజం చేయాలని, వారికి అండగా నిలవాలని ఎంతో కష్టపడి చదివారు. ఆ నిరుద్యోగ యువతకు నిరాశ మిగిలింది. సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సంవత్సర కాలం పాటు ముమ్మర కసరత్తు చేసి నిర్వహించిన మొట్టమొదటి గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్ష రద్దయింది. నిరుద్యోగులకు అండగా నిలవాల్సిన టీఎస్పీఎస్సీ నిర్లక్ష్యం కారణంగా పేపర్ లీకేజీల పరంపర కొనసాగుతూనే ఉంది. పలు పరీక్షలకు సంబంధించి పేపర్ లీకేజీలపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ దర్యాప్తులో వాస్తవాలు బయటపడడంతో గ్రూప్ వన్ ప్రిలిమనరీ పరీక్షతోపాటు డీఏఓ, ఏఈఈ పరీక్షలను టీఎస్పీఎస్సీ రద్దు చేసింది. శుక్రవారం ఉదయం అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసిన టీఎస్పీఎస్సీ సమావేశం అనంతరం పరీక్షలను రద్దు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. పరీక్షకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పి సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్ష నిర్వహించినా పేపర్ లీకేజీ కావడం ఏంటని గ్రూప్ వన్ ప్రిలిమినరి పరీక్ష రాసిన అభ్యర్థులు రాష్ట్ర ప్రభుత్వ తీరు, టీఎస్పీఎస్సీ నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలా పరీక్ష పేపర్లు లీక్ అవుతూ ఉంటే మా భవిష్యత్తు ఏంటని



నిరుద్యోగ యువత సందిగ్ధంలో పడ్డారు. జరిగిన లీకేజీలపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ చేపట్టాలని, టీఎస్పీఎస్సీ కమిటీని పూర్తిగా రద్దు చేసి, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

జిల్లాలో హాజరైన అభ్యర్థులు...

నల్లగొండ జిల్లాలో గ్రూప్ వన్ ప్రిలిమినరీ పరీక్షకు 52 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా 16,088 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. అయితే గతంలో జరిగిన పరీక్ష రద్దు కావడంతో టీఎస్పీఎస్సీ జూన్ 11 న మరోసారి నిర్వహించనున్న గ్రూప్ వన్ ప్రిలిమినరీ పరీక్షకు తిరిగి వారంతా హాజరై పరీక్ష రాయనున్నారు.

దిగివచ్చిన ప్రభుత్వం...

పేపర్ లీకేజీ ఘటనపై ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. పేపర్ లీకేజీ ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని, టీఎస్పీఎస్సీ చైర్మెన్ జనార్ధన్‌రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ గత 14వ తేదీన టీఎస్పీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించారు. ఆ సందర్భంలో నిరుద్యోగులకు అండగా నిలబడి పోరాటం చేస్తున్న ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులను బలవంతంగా పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. గురువారం రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల కలెక్టరేట్‌లు, యూనివర్సిటీల ముందు నిరసన కార్యక్రమాలు, దిష్టిబొమ్మ దహన కార్యక్రమాలను నిర్వహించారు. నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు స్పష్టం చేశారు. విద్యార్థి, యువజన సంఘాల పోరాటాలతో దిగివచ్చిన ప్రభుత్వం గ్రూప్ వన్ పరీక్షతోపాటు ఇప్పటివరకు నిర్వహించిన పలు పరీక్షలను రద్దు చేసేలా చర్యలు తీసుకుంది.

దశలవారీ పోరాటల ఫలితమే..

కంభంపాటి శంకర్ (ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి)

పేపర్ లీకేజీలపై రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి. టీఎస్పీఎస్సీ చైర్మెన్ రాజీనామా చేయాలి. నిరుద్యోగులకు న్యాయం జరగాలని లీకేజీ ఘటనలపై ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు చేశాము. ఆ ఫలితంగానే పరీక్షలు రద్దు చేశారు.



ఉచిత దంతవైద్యశిబిరం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామంలో నార్కట్‌పల్లి కామినేని దంత వైద్యశాల సౌజన్యంలో ఉచిత దంత వైద్య శిబిరంను శుక్రవారం నిర్వహించారు. వైద్య శిబిరంలో గ్రామంలో 80 మందికి ఉచిత దంతవైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బోడ ఎల్లమ్మ, ఉప సర్పంచ్ నగేష్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఈ ఉచిత దంత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరాన్ని పీఆర్వో చంద్రశేఖర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నమ్రత, డాక్టర్ నయా హర్షాలి, డాక్టర్ హరీష, డాక్టర్ ఐశ్వర్య, డాక్టర్ లిఖిత, డాక్టర్ సుష్మిత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమినికాపాడాలి

చిట్యాలటౌన్ : చిట్యాల పట్టణంలోని 651 సర్వే నెంబర్‌లో గల ప్రభుత్వ భూమిని అక్రమదారుల నుండి కాపాడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు లొడంగి శ్రవణ యాదవ్ డిమాండ్ చేశారు. సర్వేనెంబర్ 651 లో గల 80 ఎకరాల భూమిని కాపాడాలని కోరుతూ స్థానిక ఎమ్మార్వో జక్కర్తి శ్రీనివాసులకు మెమోరండం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత నాలుగు ఐదు సంవత్సరాల నుండి ప్రభుత్వ భూమిని పక్కన ఉన్న వారు ప్రభుత్వ భూముల్లోకిచ్చొచుచ్చుకొని వచ్చి ఫినిషింగ్ వేసుకొని ఆక్రమిస్తున్నప్పటికీ రెవిన్యూ అధికారులు తాత్కాలికంగా హడావుడి చేసి చేతులు దులుపుకుంటున్నారన్నారు. తక్షణమే మండల రెవెన్యూ అధికారులు సర్వేనెంబర్ 651 సర్వే చేసి ఇంటి స్థలం లేని నిరుపేదలకు ఇంటి స్థలాలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎండీ. అక్బర్, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి దుబ్బ విగ్నేశ్వర్, సీపీఐ పట్టణ కార్యదర్శి షరీఫ్, రైతు సంఘం నాయకులు సత్తయ్య, వర్గాల గోపాలు పాల్గొన్నారు.

కలవర పెడుతున్న క్రషర్లు....!

- గుండెలు బాదుకుంటున్న రైతన్నలు...!!
- నిబంధనలకు పాతర, రోడ్లపై లారీల జాతర

నవతెలంగాణ-నల్లగొండ



బడా రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, శ్రీమంతులు ఏర్పాటు చేసుకుని సొమ్ము చేసుకుంటున్న క్రషర్లు ఆ ఊరి రైతుల పాలిట శాపంగా మారాయి. క్రషర్లతో తమ జీవితాలే ఆగమైపోతున్నాయని రైతులు గుండెలు బాదుకుంటున్నారు. సాగు చేసిన పంటలపై పడిన దుమ్ముతో పంటలు ఎదగలేక తీవ్రంగా నష్టపోతున్నామని కన్నీళ్లు పెట్టుకుంటున్నారు రైతులు. దీనికి తోడు రాత్రింబవళ్లు భారీ శబ్దాలతో సమీప ఇండ్లకు పగుళ్లు ఏర్పడుతున్నాయి. వందలాది లారీలు తిరుగుతుండడంతో దుమ్ముతో పాటు రోడ్లూ పూర్తిగా ధ్వంసమవుతున్నాయి. ఈ క్రషర్ల కారణంగా నల్లగొండ సమీపంలోనే ఉన్న వెంచర్లు, విల్లాలు, అపార్ట్ మెంట్ల నిర్మాణానికి ఎవరూ ముందుకు రావడం లేదని తెలుస్తోంది. దీనితో ఈ ప్రాంతం ఓ ఎడారిలా మారిపోతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఊరు చుట్టూ ఏర్పాటు చేసిన క్రషర్లు మా చావుకే పెట్టారంటూ మేళ్ల దుప్పలపల్లి, చందనంపల్లి, రాములబండ, మోటుబాయిగూడెం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్ద వాళ్లకు చెందిన క్రషర్లు కావడంతో ఏమనలేని పరిస్థితులు ఉన్నాయంటున్నారు. నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా కొనసాగుతున్న క్రషర్లపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

గుట్టలు ఉన్నచోట క్రషర్ మిల్లు ఏర్పాటు...

ఊరు చుట్టుపక్కల గుట్టలు ఉండడంతో పెద్ద ఎత్తున ఇక్కడ క్రషర్లు ఏర్పాటు చేసి కంకర, రాయి, డస్ట్ వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు. నల్లగొండ పరిధిలో ప్రస్తుతం 5 వరకు క్రషర్లు పనిచేస్తున్నట్లు రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయి. 24 గంటల పాటు క్రషర్లు నడుస్తూనే ఉంటాయి.

నిబంధనలకు పాతర.. రోడ్లపై లారీల జాతర...

ప్రజా ప్రతినిధులు, పేరు పొందిన వాళ్ల క్రషర్లు నిర్వహిస్తుండడంతో నిబంధనలు పాటించకపోయినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఒక క్రషర్‌కు అనుమతి తీసుకుని రెండు, మూడు అనధికారికంగా నడుపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. 5 నుంచి 25 ఏండ్ల వరకు లీజు తీసుకుంటున్న నిర్వహకులు రికార్డుల్లో తక్కువ భూమి లెక్కలు చెప్పి అనధికారికంగా పక్కన భూమిలో కూడా క్రషర్లు నడుపుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా రోజు వారిగా వందలాది లారీలు కంకర సరఫరాకు రోడ్లపై తిరుగుతుండడంతో దుమ్ము వస్తుంది. ఇలా దుమ్ము రాకుండా రోడ్లపై నీళ్లు పోయించాలని ఆదేశాలున్నాయి. కానీ వాటిని ఎవరూ పాటించడం లేదు. కంకర, డస్ట్ లారీల్లో తరలిస్తున్న సమయంలో దానిపై తాటిపత్రి(కవర్) కప్పి పెట్టాల్సి ఉంటుంది. కానీ లారీల వాళ్లు అలాగే తరలిస్తుండడంతో వెనక వచ్చే వాహనాలపై డస్ట్ పడుతుంది. భారీ లోడుతో లారీలు వెలుతుండడంతో రోజుల వ్యవధిలోనే రోడ్లు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయి. గుంతలు ఏర్పడి దుమ్ములో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. దుమ్ముతో ఆయా గ్రామాలలో ప్రధానంగా వృద్ధులు, పిల్లలకు శ్వాస సంబంధిత వ్యాధులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజా ప్రతినిధులు, లీడర్లవే..

జిల్లా కేంద్రంలోని తదితర కేంద్రాలలో ఏర్పాటు చేసిన క్రషర్లు అన్నీ ప్రజా ప్రతినిధులు, లీడర్లవే కావడం గమనార్హం. స్టేజీల మీద గొప్పగా ఉపన్యాసాలు ఇచ్చే వారు ఇక్కడ గ్రామస్తులు, రైతుల ఇబ్బందులను మాత్రం పట్టించుకోవడం లేదు. 1000 ఎకరాల్లో పచ్చని పంటలతో కళకళలాడిన పల్లెలు ఇప్పుడు ఎడారిగా మారడానికి కారణం ఎవరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నిబంధనలు పట్టించుకోరు, ప్రశ్నించిన వారిని బెదిరిస్తుంటారు. దుమ్ము లేవకుండా రోడ్లపై విధిగా నీళ్లు ఎందుకు పోయడం లేదు..? పంటలు సాగు చేయకుండా వ్యవసాయానికే దూరం అవుతున్న రైతులను ఎవరు ఆదుకోవాలి..? దుమ్ముతో వ్యాధుల బారిన పడుతున్న వృద్ధులు, పిల్లల పరిస్థితి ఏమిటీ..? అని గ్రామస్తులు క్రషర్లు నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులను సూటిగా ప్రశ్నిస్తున్నారు. పార్టీలకు అతీతంగా ఇక్కడ లీడర్లకు క్రషర్లు ఉన్నట్లు తెలుస్తోంది. చుట్టపక్కల అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున వెంచర్లు వెలుస్తున్నాయి. ఉన్న ఇళ్లే క్రషర్ల బాంబు పేలుళ్లకు పగుళ్లు వస్తున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిటీ శివారులోనే ఉన్నప్పటికీ ఇళ్ళ నిర్మాణానికి, వ్యవసాయానికి పనికి రాకుండా పోయిన ఇక్కడి భూములను చూస్తూ రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. క్రషర్లతో తమ భూములకు ధరలు పలకడం లేదంటున్నారు.

వ్యాధులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం...

క్రషర్లతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. దుమ్ముతో కొత్త రోగాలు వస్తున్నాయి. ఎన్నో సార్లు కలెక్టర్లు, అధికారులకు ఫిర్యాదులు చేశాం. పర్యావరణం పూర్తిగా కలుషితమైంది. డస్ట్‌తోనే వ్యాధులు వస్తున్నాయని డాక్టర్లు చెబుతున్నారు. ఇక్కడున్న అన్ని క్రషర్లు లీడర్లవే. అన్ని పార్టీల వారివి ఉన్నాయి. వారిని ఎవరు ఏమనలేని పరిస్థితి ఉన్నది. కాయకష్టం చేసి ఇళ్లు నిర్మించుకుంటే బాంబు పేలుళ్లతో పగుళ్లు వస్తున్నాయి. దుమ్ముతో పంటలు పండడం లేదు. ఈ క్రషర్లతో నానా ఇబ్బందులు పడుతున్నాం. ఇవి ఇక్కడి నుంచి వెళ్లిపోతే ఊరంత పండుగ చేసుకుంటాం. అధికారులు మా బాధలు అర్థం చేసుకోవాలని మేళ్ల దుప్పలపల్లి, చందనం పల్లి, రాములబండ, మోటుబాయిగూడెం, కాకుల కొండారం, రైతులు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రైతులకు ఇబ్బంది కలిగిస్తే నోటీసులు ఇస్తాం

సురేష్‌బాబు (పొల్యూషన్ బోర్డ్ ఈఈ)

రైతులకు ఇబ్బంది కలిగే విధంగా క్రషర్ మిషన్లు నడిపిస్తే నోటీసులు ఇస్తాం. కంకర సరఫరా చేసే సమయంలో దుమ్ము లేవకుండా వాటర్ చల్లాలి. వాటర్ చల్లకుండా దుమ్ము లేపితే ప్రజలు అనారోగ్య బారిన పడతారు. క్రషర్ మిషిన్ సమీపంలో ఉండే రైతులు ఇబ్బంది పడుతున్నట్లయితే పొల్యూషన్ బోర్డుకు సమాచారం అందిస్తే యజమాన్యానికి నోటీసులు అందజేసి చర్యలు తీసుకుంటాం. ప్రజలకు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా క్రషర్ మిషన్ యజమాన్యాలు తగు చర్యలు తీసుకోవాలి.

మల్లు స్వరాజ్యం జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

- క్రీడలు శారీరక దృఢత్వానికి దోహదపడుతాయి
- షటిల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



సీపీఐ(ఎం) అగ్ర నాయకురాలు మల్లు స్వరాజ్యం అనేక సమస్యలపై ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా మొక్కవోని దీక్షతో పోరాడిందని, ఆమె జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సందర్భంగా నల్లగొండలో మార్చి 17 నుండి 19 వరకు మూడు రోజులపాటు నిర్వహించే షటిల్ టోర్నమెంట్ క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం యాట గోవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కంచర్ల మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసిక వికాసానికి దోహదపడతాయన్నారు. సెటిల్ బ్యాట్మెంటన్ ఆడడంతో శరీరంలోని అన్ని అవయవాలు కదిలే విధంగా ఉంటుందన్నారు. క్రీడల ద్వారా రోజురోజుకు మానసిక ఒత్తిడిని దూరం చేయవచ్చన్నారు. బాల్యం నుండి విద్యార్థులకు క్రీడలలో ప్రోత్సహించాల్సిన అవసరం తల్లిదండ్రుల మీద పాఠశాల యాజమాన్యం బాధ్యత అని అన్నారు. ఈ క్రీడలను నిర్వహిస్తున్న మల్లు స్వరాజ్యం కుటుంబ సభ్యులను అభినందించారు. ఇండోర్ స్టేడియం ప్రాంగణంలో ఓపెన్ జిమ్ పెట్టుటకు తాను సహకరిస్తానని హామీ ఇచ్చారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో ముప్పది ఎకరాల స్థలంలో క్రీడా గ్రామాన్ని నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు. మల్లు స్వరాజ్యం తుంగతుర్తి శాసనసభ్యులుగా ఉన్న కాలంలో అనేక గ్రామాలకు కరెంటు, రోడ్లు, పాఠశాలలు నిర్మించారని గుర్తు చేశారు. సారా వ్యతిరేక ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని చెప్పారు. భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా చిన్నతనంలోనే తుపాకీ పట్టి పోరాడిన ధీశాలని పేర్కొన్నారు. కమ్యూనిస్టులు ప్రజా పోరాటాలే కాకుండ ప్రజలకు అనేక సేవలు అందిస్తున్నారని, వారు చేస్తున్న సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా కంప్యూటర్ కోచింగ్, టైలరింగ్, కరాటే శిక్షణ, ఉద్యోగ నోటిఫికేషన్‌లకు ఉచిత కోచింగ్‌తోపాటు గ్రంథాలయ నిర్వహణతో పాటు షుగర్, బీపీ ఫిట్స్, పక్షవాతం రోగులకు ప్రతినెల మూడో ఆదివారం మందులు ఇస్తున్నామని తెలిపారు. ఇవే కాకుండా ప్రతి సంవత్సరం జనవరి మాసంలో గ్రామీణ క్రీడా పోటీలను కూడా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఉత్సాహవంతులైన క్రీడాకారులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. మల్లు స్వరాజ్యం మనవడు, క్రీడల నిర్వహకుడు డాక్టర్ మల్లు అరుణ్ మాట్లాడుతూ క్రీడాకారులకు ఆర్థో సమస్యలు వస్తే తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. షటిల్ బ్యాట్మెంటన్ ఆడే సందర్భంలో వచ్చే సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో వివరించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగొని రమేష్, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మెన్ గోలి అమరేందర్‌రెడ్డి, మల్లు స్వరాజ్యం కుమారుడు మల్లు నాగార్జునరెడ్డి, మనుమడు మల్లు అరుణ్, యాట గోవర్ధన్‌రెడ్డి, పంతులు శ్రీనివాస్, సీఐ ఆదిరెడ్డి, తహసిల్దార్లు మండడి మహేందర్‌రెడ్డి, చేపూరి కృష్ణయ్య, డీఎస్‌డీఓ మగ్బుల్ అహ్మమద్, సయ్యద్ హాశం, కౌన్సిలర్ ప్రదీప్ నాయక్, ఎంపీటీసీ ప్రభాకర్‌రావు, రేకుల ప్రభాకర్, కందూరు శ్రీనివాస్, హేమంత్, ఉపేంద్ర స్వామి, జనార్ధన్, దామోదర్, పంతులు మురళి, ప్రకాష్ నారాయణ, పార్థు, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 5న చలో ఢిల్లీని జయప్రదం చేయాలి

- కరపత్రాలు పంచి ప్రచారం



మిర్యాలగూడ

నవతెలంగాణ-మిర్యాలగూడ

బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న చేపట్టే చలో ఢిల్లీని జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. శుక్రవారం స్థానిక పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అడ్డా వద్ద కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, వాటిని తిప్పికొట్టేందుకు భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ మతోన్మాద అనుకూల విధానాలను ప్రతిఘటించాలన్నారు. కార్మికుల హక్కులు, కార్మిక చట్టాల రక్షణ, నాలుగు లేబర్ కోడ్ల రద్దు, విద్యుత్ సవరణ బిల్లు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీ దినం కనీస వేతనం 600 రూపాయలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. రైతు పండించిన అన్ని ఉత్పత్తులకు కనీసం మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు గ్యారెంటీ చేయాలని, ఒకేసారి కేంద్ర ప్రభుత్వం రుణమాఫీ చేసి 60 ఏండ్లు పైబడిన రైతులందరికీ పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తృతం చేయాలని డిమాండ్లతో 10 లక్షల మందితో చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో



మిర్యాలగూడ బాలజీనగర్‌లో...

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బీఎం. నాయుడు, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మంద సైదులు, ఎస్కే సైదులు, నాగుల్ మీరా, గోవర్ధన్‌రెడ్డి, రామారావు, కుసుములు తదితరులు పాల్గొన్నారు.

బాపూజీ నగర్‌లో...

కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న చేపట్టే చలో ఢిల్లీని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి కోరారు. శుక్రవారం పట్టణంలోని బాపూజీ నగర్ ఏడో వార్డులో కరపత్రాల ద్వారా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టౌన్ కమిటీ సభ్యులు ఎస్. వెంకటేశ్వర్లు, శాఖ కార్యదర్శి ఆర్.శివరాజు, లక్ష్మణ్ రాజు, ఇన్నయ్య, కృష్ణ, అంజన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



చండూర్

చండూర్ : దేశంలో బీజేపీ నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించడానికే ఏప్రిల్ 5న చలో ఢిల్లీ నిర్వహిస్తున్నామని, ఈ చలో ఢిల్లీకి రైతాంగం, కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. శుక్రవారం గట్టుప్పల మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) ప్రజాసంఘాల జంగల్పాడులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చాపల మారయ్య, కర్నాటి మల్లేశ్, బొట్టు శివకుమార్, ఖమ్మం రాములు, పరసనబోయిన యాదగిరి, ఖమ్మం రాములు, కర్నాటి సుధాకర్, ఎండీ. రబ్బాని, వల్లూరి శ్రీశైలం, నరసింహ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి అధికారులు అలసత్వం వీడాలి

- జిల్లాను మొదటి స్థానంలో నిలిపేలా పనులు జరగాలి
- ఉపాధి హామీ పనుల సమీక్షా సమావేశంలో కలెక్టర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



మండల స్థాయి అధికారులు అలసత్వం వీడి బాధ్యతతో పని చేయాలని, గ్రామీణ వ్యవస్థలో ప్రభావ వంతంగా మార్పు సాధించేందుకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం టీటీడీసీలో ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీడీలు, డీఎల్‌పీఓలు, ఏపీఓ లతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో లేబర్ మొబిలైజేషన్, పనుల గుర్తింపు, షెల్ఫ్ ఆఫ్ వర్క్స్, గ్రామ పంచాయతీ ట్యాంకర్ల వినియోగం, నర్సరీలు, మొక్కల నిర్వహణ తదితర అంశాలపై కలెక్టర్ మండలాల వారీగా సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రగతిలో రాష్ట్రంలో జిల్లాను ముందు స్థానంలో నిలిచేలా సమన్వయంతో టీమ్ లాగా పని చేయాలన్నారు. లేబర్ టర్నోవర్ చాలా మండలంలు, గ్రామాల్లో తగ్గుతూ వస్తోందని, వారం రోజుల్లో ఆయా గ్రామాల వారీగా లేబర్ రిపోర్ట్ పరిశీలిస్తూ కలెక్టర్ సమీక్షించారు. నల్లగొండ జిల్లాలో గ్రామీణ ప్రాంతం ఎక్కువగా వుందని, ఎక్కువ మంది కూలీల పేర్లు నమోదయ్యేలా చూడాలని, వ్యవసాయ పనులు తగ్గుతున్నందున ప్రతీ గ్రామంలో ఎక్కువ మంది కూలీలకు పని కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ముందుగా పంచాయితీ రాజ్ ఈఈలు, డిప్యూటీ ఈఈలు, ఏఈలతో ఉపాధి హామీ కింద సీసీ రోడ్లు, మన ఊరు మన బడి క్రింద పాఠశాలలలో కిచెన్ షెడ్‌లు, ప్రహరీ గోడలు, శౌచాలయాల వంటి నిర్మాణాలు చేపట్టి ఖర్చును జెనెరేట్ చేస్తూ ఎఫ్‌టీఓలో వివరాలు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఇంజనీర్లకు సూచించారు. పనులు చేపట్టి రికార్డ్స్ నమోదు చేయాలని, మెటీరియల్ కంపోనేంట్ కోసం సిద్ధంగా ఉండాలని ఆయన తెలిపారు. పాఠశాలల్లో పెయింటింగ్ పనులను త్వరగా పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా, జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

- మంత్రి జగదీశ్‌రెడ్డికి టీడబ్ల్యూజేఎఫ్ వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మంత్రి జగదీశ్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. మండలంలోని కొత్తగూడెంలో జరిగిన ఓ కార్యక్రమానికి మంత్రి జగదీశ్‌రెడ్డి హాజరు కాగా అక్కడ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మీడియా రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇండస్థలాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజా సేవలో నిమజ్జమైన జర్నలిస్టులు అదే ఇండ్లు నివసిస్తున్నారని, అద్దెలు కట్టలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని అనేకమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులకు విన్నవించామని అయినా నేటికీ సమస్య పరిష్కారం కాలేదని వినతిలో పేర్కొన్నట్టు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసిందని, అందులో భాగంగా మిర్యాలగూడలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్లస్థలాలు కేటాయించాలని కోరారు. ఆ విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు ఖాజా హామిదోద్దీన్, జిల్లా అధ్యక్షులు ఆయూబ్, రాష్ట్ర కమిటి సభ్యులు జీ. వెంకన్న, నియోజకవర్గ అధ్యక్షులు మంద సైదులు, మహేష్, నాగరాజు, హరీష్, యాదగిరి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి

నవతెలంగాణ-నకిరేకల్



గ్రామంలో నెలకొని ఉన్న పారిశుధ్య సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎంపీపీ బాచుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు కోరారు. శుక్రవారం మండలంలోని చందుపట్ల గ్రామంలోని వివిధ వార్డులలో పర్యటించి నెలకొని ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్యం దుర్భరంగా ఉందని, వెంటనే పారిశుద్యంపై దృష్టి కేంద్రీకరించాలని గ్రామ కార్యదర్శికి సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రతిభను పరిశీలించి వసతి ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుని పోస్టు ఖాళీగా ఉందని ఆ పోస్టును భర్తీ చేసే విధంగా చూడాలని ఉపాధ్యాయ బృందం ఎంపీపీకి విన్నవించారు. ఆమె వెంట స్థానికులు బెజవాడ లక్ష్మీనారాయణ, కోటగిరి రాధాకృష్ణ, జిల్లా ప్రవీణ్, జిల్లాసంపత్, తాడ్వాయి శేఖర్, ఎర్ర దయాకర్, పుట్ట గోపాల్, పుట్టరాజు, కోటగిరి నాగరాజు, పుట్ట సందీప్,వంది సాగర్, నర్సింగ్ నరేష్,కొప్పు సందీప్, పెద్ది సందీప్, కొల్లు వివేక్, నర్సింగ్ నవీన్, బుడిగ మహేష్, రాచూరి వెంకన్న,గంగుల సైదులు, శివ, సంపత్, చరణ్, పరుశు రాం ఉన్నారు.

ఇంటర్ పరీక్షకు 16 మంది గైర్హాజరు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలో ని చిన్న నారాయణపురం గ్రామ శివారులో గల సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో శుక్రవారం ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షల్లో రెండవ రోజు ఇంగ్లీష్ పరీక్షకు 16 మంది గైర్హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ టీ.రమ పేర్కొన్నారు. మొత్తం 284 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 268 మంది విద్యార్థులు హాజరు అయినట్టు ఆమె తెలిపారు.



ప్రిన్సిపాల్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నల్లగొండ

సూర్యాపేట జిల్లా చివ్వేంల బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థి మృతికి కారణమైన పాఠశాల ప్రిన్సిపాల్‌ని తక్షణమే విధుల నుంచి తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థి మృతికి ప్రిన్సిపల్ నిర్లక్ష్యమే కారణమన్నారు. ప్రమాదం జరిగినప్పుడే అధికారులు, ప్రభుత్వం కంటి తుడుపు చర్యలు చేపట్టడం కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. గాయపడిన విద్యార్థులకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని, మృతిచెందిన విద్యార్థి కుటుంబానికి ఒక కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా, సూర్యాపేట జిల్లా కేంద్రంలో 500 గజాల ఇంటిస్థలం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, మారోజు రాజ్ కుమార్, సాయి, శ్రీకాంత్, సంపత్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఖేలో ఇండియా పోటీలకు ఎంజీయూ విద్యార్థి

- ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి అభినందన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

చండీగఢ్ విశ్వవిద్యాలయ వేదికగా జరుగుతున్న అంతర విశ్వవిద్యాలయాల వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ 2022 -23 లో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ విద్యార్థి రామినేని శివ లింగేశ్వర సాయి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఖేలో ఇండియా పోటీలకు ఎంపికయ్యాడు. తమ విద్యార్థి అత్యుత్తమ ప్రదర్శనను ఇవ్వడం అత్యంత గర్వకారణమని ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావువులు శుక్రవారం ప్రశంసించారు. విద్యార్థులు విశ్వవిద్యాలయంలో అందుబాటులో ఉన్న క్రీడ సదుపాయాలను వినియోగించుకొని జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. వెయిట్ లిఫ్టింగ్‌లో. విద్యార్థి రామినేని శివ లింగేశ్వర సాయి. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విధంగా తీర్చిదిద్దినందుకు స్పోర్ట్స్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, పీడీలు డాక్టర్ మురళి, డాక్టర్ శ్రీనివాసరెడ్డిలను ప్రశంసించారు.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూ

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో మైనార్టీ కార్పొరేషన్, ఎస్టీ కార్పొరేషన్, వికలాంగుల కార్పొరేషన్ కింద సబ్సిడీతో కూడిన ఆర్థిక రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 20న స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర సాగర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారందరూ ఈ నెల 20 న మున్సిపాలిటీలో జరిగే జాయింట్ ఐడెంటిఫికేషన్ క్యాంప్(ఇంటర్వ్యూ)కు హాజరు కావాలని కోరారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఇంటర్వ్యూ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ఇంటర్వ్యూలో బ్యాంక్ అధికారులు హాజరై లబ్ధిదారులను ఎంపిక చేస్తారని తెలిపారు. దరఖాసుదారులు కులం ఆదాయం సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు విద్యార్హత సర్టిఫికెట్లు రెండు కలర్ పాస్ ఫోటోలతో పాటు ఆన్లైన్ చేసిన దరఖాస్తు ఫారంతో ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు.

విద్యార్థుల ఆసక్తి మేరకు ప్రోత్సహించాలి

- లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో పేరెంట్స్ మీట్

నవతెలంగాణ-మిర్యాలగూడ



విద్యార్థుల కోరికలను గుర్తించి వారి ఆసక్తి మేరకు ప్రోత్సహించాలని మానసిక వేత్త జార్జి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని లిటిల్‌ఫ్లవర్ పాఠశాల పేరెంట్స్ మీట్ నూకల వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ వేడుకలో వక్తలు జార్జి, గోపి, సాయి ప్రమోద్‌లు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులను సెల్ ఫోన్‌లకు దూరం ఉంచాలని, వారి కోర్కెలు గుర్తించి వాటి అవసరం ఉపయోగం వివరించి వాటిని అందించాలని పేర్కొన్నారు. పిల్లలను తక్కువ చేసి మాట్లాడకుండా వారి ఆసక్తి మేరకు ప్రోత్సహించాలని కోరారు. ముఖ్యంగా తల్లిదండ్రులు కూడా పిల్లలతో ఎక్కువసేపు సరదాగా గడిపేందుకు ప్రయత్నం చేయాలన్నారు. తమకున్న ఒత్తిడిలను పిల్లల ముందు ప్రదర్శించకుండా వారితో సరదాగా గడపి వారి అభిరుచులను గుర్తించాలన్నారు. ముఖ్యంగా మంచి చెడులను వారికి అర్థమయ్యే రీతిలో వివరించాలని సూచించారు. పిల్లలు పుస్తకాలు ఎక్కువగా చదివే విధంగా



ప్రోత్సహించాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు జయరాజు, రామన్ తదితరులు పాల్గొన్నారు.

పన్నులు సకాలంలో చెల్లించాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

పన్నులు సకాలంలో చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ రామ్‌దుర్గారెడ్డి తెలిపారు. 2022-23 ఆర్థిక సంవత్సరం ఇంటి పన్ను, నల్లా పన్నులు 100 శాతం వసూలు చేయుటలో భాగంగా శుక్రవారం ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి పురపాలక సంఘ పరిధిలో బకాయి పన్నులు చెల్లించని వారికి గతంలో నోటీసులు జారీ చేసినా స్పందించని వారి నల్లా కనెక్షన్లు పురపాలక సంఘం 2019 చట్టం అనుసరించి తొలగించారు. మార్చి 31 వరకు ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని, పన్నులు చెల్లించని వారు చెల్లించగలని, లేని పక్షంలో తగు చర్యలు తీసుకోంటామని మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గారెడ్డి తెలిపారు. ఈ డ్రైవ్‌లో మున్సిపల్ మేనేజర్ నూర్జహత్ ఫాతిమా, జూనియర్ అసిస్టెంట్ వెంకన్న, శంకరయ్య, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, వాటర్ మేన్స్ పాల్గొన్నారు.



21న పురపాలక సంఘంలో మైనారిటీ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణపరిధిలోని సమీకృత కార్యాచరణ ప్రణాళిక మైనారిటీ కార్పొరేషన్ నుండి 2022 23 ఆర్థిక సంవత్సరానికి మైనారిటీ కార్పొరేషన్ నుండి 4 యూనిట్లు మంజూరైనట్లు కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.అభ్యర్థులకు ఈనెల 21 ఉదయం 11 గంటల 30 నిమిషాలకు పురపాలక సంఘం కార్యాలయంలో ఇంటర్వ్యూలు బ్యాంకర్ల సమక్షంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మైనారిటీ కార్పొరేషన్ లోన్లకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ వద్ద ఉన్న ఒరిజినల్ సర్టిఫికెట్లు,ఆహార భద్రత,ఆధార్ కార్డు,కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు,పాన్‌కార్డు, స్టడీ సర్టిఫికెట్లు, డ్రైవింగ్ లైసెన్సులు,బ్యాడ్జి నెంబర్ గల కార్డులను తీసుకొని ఇంటర్వ్యూలకు హాజరు కావాలని తెలిపారు.

మర్రికుంటతండాలో 'కంటివెలుగు'ప్రారంభం

తిరుమలగిరి :మండలంలోని మర్రికుంటతండాలో 2వ విడత కంటి వెలుగు శిబిరాన్ని జెడ్పీటీసీ దూపటి అంజలి రవీందర్,సర్పంచ్ ధరావత్ దేవానాయక్ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంధత్వ నివారణ చర్యలో భాగంగా వైద్య,ఆరోగ్య శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.18 ఏండ్లు పైబడిన అవసరం ఉన్నా వారికి ఉచిత మందులు, కళ్లద్దాలు పంపిణీని చేయడం జరుగు తుందన్నారు.ఈ కార్యక్ర మంలో డాక్టర్ మల్లెల వందన, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మాలోత్ బిచ్చునాయక్, క్యాంప్ డాక్టర్ సమతారాణి, సూపర్‌వైజరు రామ చంద్ర, స్వరూపకుమారి, లలిత, పంచాయతీ కార్యదర్శి ఇర్ఫాన్, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ బానోత్ యాకూబ్ నాయక్, సరిత,వెంకటమ్మ,రజిత,ఎల్లేష్, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పాల్గన్నారు.





విద్యార్థి మృతికి కారణమైన వారిని శిక్షించాలని ధర్నా

నవతెలంగాణ-చివ్వెంల

మండలపరిధిలోని బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని, విద్యార్థి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పాఠశాల గేటు ముందు ఎస్ఎఫ్ఐ, బీసీ విద్యార్థి సంఘం, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు వీరబోయిన లింగయ్య, నిద్ర సంపత్‌నాయుడు, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ కిరణ్ మాట్లాడారు. విద్యార్థి మృతికి అధికారులు, ప్రిన్సిపాల్ నిర్లక్ష్యమే కారణమన్నారు. నాలుగు నెలల కింద నిర్మించిన గోడ ఎలా కూలుతుందని ప్రశ్నించారు.గోడ నిర్మాణంలో నాణ్యత లోపించిందన్నారు.విద్యార్థుల సంక్షేమం చూడాల్సిన అధికారులు ప్రిన్సిపాల్ అలసత్వం వహించడం సరికాదన్నారు.జిల్లాలో 9 బీసీ గురుకులాలు ఉండగా ఏ ఒక్క పాఠశాలకు పక్కా భవనం లేదని,అన్ని అద్దెభవనాల్లోనే ఉన్నాయన్నారు.పురాతనమైన భవనాల్లో విద్యార్థులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ప్రమాదం జరిగినప్పుడు అధికారులు ప్రభుత్వం కంటి తుడుపు చర్యలు చేపట్టడం సరికాదన్నారు.శాశ్వత పరిష్కారం చేయాలని గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.గోడ కూలి గాయపడిన విద్యార్థులకు నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు. చనిపోయిన విద్యార్థి కుటుంబానికి ఉచిత హామీలు కాకుండా రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, డబుల్‌బెడ్రూం ఇండ్లు, కుటుంబంలో ఒకరికి పర్మినెంట్ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.నాగారంలో ఉండాల్సిన బీసీ గురుకుల పక్కా భవనం లేకపోవడంతో చివ్వెంల మండలపరిధిలోని అద్దె భవనానికి మార్చారన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బానోత్ వినోద్ కుమార్, నాయకులు శ్రీను, మనోహర్, అజయ్, వేణు, అరుణ్ పాల్గొన్నారు.

ఆమరణ నిరాహార దీక్ష

- సామాజిక కార్యకర్త కొల్లు వెంకటేశ్వర్‌రావు

నవతెలంగాణ-కోదాడరూరల్

గ్రూప్- 1 ప్రిలిమ్స్ రద్దు చేయాలని, టీఎస్పీఎస్సీకి నూతన కమిటీని నియమించాలని డిమాండ్ చేస్తూ, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మద్దతుగా సంఘీభావం తెలుపుతూ, టీఎస్పీఎస్సీ వైఫల్యాలపై ప్రజా ఉద్యమాలను అప్రజాస్వామికంగా పోలీస్ బలగాలతో కేసీఆర్ ప్రభుత్వ అణచివేతలకు నిరసనగా నల్ల దుస్తులు ధరించి పట్టణంలోని తన స్వగృహ ఆవరణలో కొల్లు వెంకటేశ్వరరావు ఆమరణ నిరాహార దీక్ష శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అప్రజాస్వామిక, నిరంకుశ ప్రభుత్వాలైనా ప్రజాందోళనలకు తలొగ్గాల్సిందేనని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నడుచుకోవాల్సిందేనని సామాజిక ఉద్యమకారుడు కొల్లు వెంకటేశ్వరరావు అన్నారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్ రద్దు చేయాలని ప్రారంభించిన ఆమరణ నిరాహార దీక్షను పరీక్షల రద్దు ప్రకటన వెలువడిన అనంతరం దీక్ష విరమించారు.నిరుద్యోగ యువతకు న్యాయం చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.టిఎస్పీఎస్సీ కమిటీని పూర్తిగా ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ కల్పనలో, భర్తీలో అవినీతి, అవకతవకలు జరిగితే సహించేది లేదని హెచ్చరించారు.





అర్వపల్లిలో...

రేపు మల్లు స్వరాజ్యం ప్రథమవర్ధంతి సభ

నవతెలంగాణ-అర్వపల్లి

ఈనెల 19న తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు,మాజీ ఎమ్మెల్యే, రాష్ట్రపతి అవార్డు గ్రహీత మల్లు స్వరాజ్యం ప్రథమవర్ధంతిసభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు కోరారు.శుక్రవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈనెల 19 ఉదయం 11 గంటలకు సూర్యాపేట మున్సిపల్‌పరిధిలోని రాయినిగూడెంలో మల్లుస్వరాజ్యం ప్రథమవర్ధంతి కార్యక్రమం ఉంటుందన్నారు.ఈ సందర్భంగా నిర్వహించే సభకు ప్రజలు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, మేడబోయిన సైదులు, మేడబోయినలింగయ్య, ఉడుగు సైదులు, వర్రె సాయమ్మ, మేడ బోయిన లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : ఈ నెల 19న రాయినిగూడెంలో జరిగే తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఎర్రజెండా ముద్దుబిడ్డ మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ కోరారు.మండలంలోని దుపహాడ్, లింగాల గ్రామాల్లో నిర్వహించిన శాఖ సమావేశాల్లో ఆయన మాట్లాడారు.ఈ సమావేశాల్లో మండల కమిటీ సభ్యులు గుంజ వెంకటేశ్వర్లు, రణపంగ బుచ్చిరాములు, బాదే సత్యవతి, మట్టయ్య, సోమమ్మ రవి, అనిల్, మధు, సునీత తదితరులు పాల్గొన్నారు.

వీధికుక్కల స్వైరవిహారం బాలుడికి గాయాలు

నవతెలంగాణ-చివ్వెంల



వీధికుక్కల దాడిలో బాలుడికి గాయాలైన సంఘటన చివ్వెంల మండలం పాచ్యానాయక్‌తండాలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... పాచ్యానాయక్‌తండాకు చెందిన రాధిక, వీరన్నల(లేట్) కుమారుడు అరవింద్ బయటకు వెళ్తుండగా వీధికుక్కలుదాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి.దీంతో బాలున్ని చికిత్స నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

గొర్రెల పెంపకంతో ఆర్థికపరిపుష్టి

- రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల

గొర్రెల పెంపకంతో ఆర్థిక పరిపుష్టి కలుగుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అభిప్రాయపడ్డారు.తద్వారా ఎగువ రాష్ట్రాల నుండి దిగుమతి అవుతున్న మాంసం ఉత్పత్తులు నిలువరించడం సులభతరమౌతుందన్నారు.అందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా గొర్రెల పెంపకాన్ని ప్రోత్సాహిస్తున్నారన్నారు.వివిధ కార్యక్రమాలలో పాల్గొనేందుకుగాను ఆయన శుక్రవారం నియోజకవర్గంలో తుంగతుర్తి, భువనగిరి ఎమ్మెల్యేలు గాదరికిశోర్‌కుమార్, పైళ్ల శేఖర్‌రెడ్డిలతో కలిసి పర్యటిస్తున్న క్రమంలో మండలంలోని ఐలాపురం వద్ద రోడ్డు దాటుతున్న గొర్రెల మందను చూసి తన కాన్వాయ్‌ని ఆపారు.కారు దిగి గొర్రెపిల్లను చేతిలోకి తీసుకుని గొర్రెల కాపరితో కాసేపు ముచ్చటించారు.అనుకోకుండా తారసపడిన ఈ ఉదంతాన్ని ఎదుర్కొన్న గొర్రెల కాపరి అవాక్కయ్యాడు.కాసేపటికి తేరుకొని అభివృద్ధి కార్యక్రమాలు అమలు పరుస్తూ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేరవేసే మంత్రి జగదీశ్‌రెడ్డి ఎదురుగా ప్రత్యక్షం కావడం ఒక ఎత్తైతే అమాంతం గొర్రె పిల్లను చేతిలోకి తీసుకొని గొర్రెలలో రకాలు, వాటి పెంపకం విధానం చెబుతుంటే



ఆశ్చర్యపోవడం సదరు గొర్రెల కాపరి వంతైంది. వ్యవసాయమన్నా, ఆవులు,బర్రెలు,గొర్రెల పెంపకం అంటే అమితంగా ఇష్టపడే మంత్రి గొర్రెల పెంపకంలో మెళుకవులు చెబుతుంటే గొర్రెల కాపరి అమితాశక్తితో వినడం ఈ పర్యటన లో హైలెట్‌గా నిలిచింది.

వికలాంగులకు వికలాంగబంధు ఇవ్వాలి

- వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేశ్

నవతెలంగాణ-చివ్వెంల

గృహలక్ష్మీ పథకంలో వికలాంగుల ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షల నుండి రూ.15 లక్షల వరకు దళితబంధు తరహాలోనే వికలాంగుల బంధు పథకాన్ని ఏర్పాటు చేసి ఎన్నికల్లో వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్లు



కల్పించేంతవరకు ప్రభుత్వం పై తమ పోరాటం ఆగదని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ అన్నారు. కొండలరాయినిగూడెంలో సంఘం జిల్లా నాయకుడు వడ్డేపల్లి విజయకుమార్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు నిర్మించేందుకు తీసుకువస్తున్న గృహలక్ష్మీ పథకం కింద ఆసరా పింఛన్ వచ్చే ప్రతి వికలాంగునికి రూ.10 లక్షలతో ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు.రాష్ట్రంలో దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగుల సమాజం అభ్యున్నతి కోసం దళితబంధు తరహాలోనే రూ.15 లక్షలతో వికలాంగుల బంధు పథకాన్ని తీసుకువచ్చి వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.75 ఏండ్ల స్వతంత్ర భారతావనిలో రాజ్యాధికారానికి దూరమై దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగుల సమాజానికి పంచాయతీ ఎన్నికల్లో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.వారికి మున్సిపాలిటీ, మండలపరిషత్, గ్రామపంచాయతీల్లో కోఆప్షన్ సభ్యులుగా నియమించాలని కోరారు.వారికి ఆత్మగౌరవం, రాజ్యాధికారం సాధనే ధ్యేయంగా ప్రభుత్వాలపై తమ పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు వడ్డేపల్లి విజయ్‌కుమార్, సామేలు, వడ్డేపల్లిధనమ్మ, వడ్డేపల్లి మారతమ్మ, వేదాసు ప్రేమలత, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

స్వయంఉపాధిని ఎంచుకోవడం అభినందనీయం

నవతెలంగాణ-కోదాడరూరల్

స్వయంఉపాధిని ఎంచుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే బొల్లంమల్లయ్యయాదవ్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో ఏర్పాటు చేసిన మురళీకృష్ణ దాబాను ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి, కాటంరెడ్డి ప్రసాదరెడ్డి, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి ఎస్సై కుమార్తె జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

మండలపరిధిలోని అపూర్వ వికలాంగుల పాఠశాలలో శుక్రవారం తుంగతుర్తి ఎస్సై డేనియల్ చిన్న కూతురు బోరెల్లి మోక్షజ్ఞ యొక్క పదోపుట్టినరోజును ఘనంగా నిర్వహి ంచారు.మూగ చెవిటి విద్యార్థుల నడుమ పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.పాఠశాలలోని విక లాంగులతో కలిసి కేక్ కట్ చేసి పిల్లలకు బిస్కెట్స్, చాక్లెట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతిఏడాది ఇదే విధంగా తమ చిన్న కూతురు జన్మదినోత్సవం ఏదో ఒక అనాథాశ్రమంలో నిర్వహిస్తు న్నామన్నారు.ఈ ఏడాది ఒక్కడ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.అనంతరం 50 కిలోల బియ్యం, వారి కార్యాలయ అవసరానికి ఒక ఆఫీస్ టేబుల్‌ను బహూకరించారు. బహుకరించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో మా కుటుంబ సభ్యులు కూతురు మోక్షజ్ఞ , భార్య హరిత,పాఠశాల నిర్వాహకులు మధుసూదనాచారి, సరిత, సిబ్బంది పాల్గొన్నారు.



పవన్ కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



చివ్వెంల మండలకేంద్రంలోని గురువారం మహాత్మాగాంధీ జ్యోతిరావుపూలే బాలుర హాస్టల్‌లో వాటర్‌ట్యాంక్ కూలి చనిపోయిన మోతే మండలం అప్పన్నగూడెం గ్రామానికి చెందిన విద్యార్థి పవన్ కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.గాయపడిన వారికి కోలుకునే వరకు మెరుగైన వైద్యం అందించాలని పేర్కొన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం విచారణ చేపట్టి ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు కాకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలని కోరారు.



ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన ఆర్డీఓ

నవతెలంగాణ-చివ్వెంల

మండలశివారులోని మహాత్మా జ్యోతిరావుపూలే బీసీ గురుకుల హాస్టల్‌లో గురువారం వాటర్ ట్యాంక్ గోడ కూలి విద్యార్థి మృతి చెందిన విషయం విధితమే.కాగా ఇద్దరు విద్యార్థులు హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు.శుక్రవారం ఆర్డీఓ రాజేందర్‌కుమార్ సంఘటనా జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు.సిబ్బందిని ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రంగారావు, ఆర్సీఓ షకీనా, డీసీఓ అన్నపూర్ణ, ప్రిన్సిపాల్ లక్ష్మీ, సిబ్బంది పాల్గొన్నారు.

గడ్డిపల్లిలో ఆర్డీవో ఆకస్మిక తనిఖీ

- ప్రభుత్వ ఉద్యోగులు విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలోని గడ్డిపల్లిలో హుజుర్‌నగర్ ఆర్డీవో వెంకారెడ్డి శుక్రవారం ఆకస్మికంగా పర్యటించారు.గడ్డిపల్లిలోని అంగన్వాడీ కేంద్రాన్ని, గ్రామపంచాయతీ కార్యాలయాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.అంగన్వాడీ కేంద్రానికి వెళ్లగా తాళం వేసివుంది.దీంతో సంబంధిత అంగన్వాడీ కేంద్రం నిర్వహించే వారి వివరాలను అడిగి తెలుసు కున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లి రికార్డులను పరిశీలించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయుల హాజరు రిజిష్టర్ను పరిశీలించారు. ఉపాధ్యాయులు కొంతమంది సంతకాలు చేయకపోవడంపై వివరాలు అడగగా బయోమెట్రిక్‌లో హాజరువేసి ప్రార్థనకు వెళ్లినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు.ఉపాధ్యాయుల బోధనపై, పరీక్షల సమయం దగ్గర పడుతుండడంతో శిక్షణ పొందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండొద్దని, బాధ్యతతో పనిచేయాలని కోరారు.



పెట్రోల్ పోసుకొని రైతు ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-కోదాడరూరల్

తన పొలం తనకి ఇప్పించాలని పెట్రోల్ పోసుకొని రైతు ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ముందు చోటుచేసుకుంది.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. అనంతగిరి మండలం పాలారం గ్రామానికి చెందిన మొక్క వీరనాగులుకు సుమారు 2.36 ఎకరాల వ్యవసాయ భూమి సర్వేనెంబర్ 63, 64లో ఉన్నది. అదే గ్రామానికి ముగ్గురికి 2014లో కౌలుకు ఇచ్చారు. ఆ సర్వే నెంబర్లలో ఉండాల్సిన 12 ఎకరాల కన్నా ఎక్కువ ఎకరాలు చూపిస్తున్నాయని, పొలం ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు.అధికారులకు అనేకసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని తెలపడంతో ఏం చేయాలో పాలు పోక ఆర్డీవో కార్యాలయం ముందు పెట్రోల్ పోసుకొని నిరసన ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు.దీంతో వీరనాగులను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.అధికారులు స్పందించి తగు న్యాయం చేయాలని బంధువులు బాధితులు కోరుతున్నారు.



ఆర్టీసీ కార్మికులకు వేతన సవరణ చేయాలి

- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

నవతెలంగాణ-సూర్యాపేట

దేశవ్యాప్తంగా ఉన్న ఆర్టీసీలను కాపాడాలని,సంస్థను బలోపేతం చేసే దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయిస్తూ బలోపేతం చేసే దిశగా ముందుకు వెళ్లాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు.తెలంగాణ ఆర్టీసీ స్టాఫ్‌అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రీజియన్ ఉపాధ్యక్షులు రంగు. వెంకన్న అధ్యక్షతన శుక్రవారం స్థానిక టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం మోటారు వాహన సవరణ చట్టాన్ని తీసుకొచ్చి ఆర్టీసీని నడ్డి విరుస్తుందన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టుతుందన్నారు. స్టేజి క్యారేజ్ కాంటాక్ట్ క్యారేజీ పర్మిట్ల స్థానంలో నేషనల్ పర్మిట్ వ్యవస్థను తీసుకువచ్చి ప్రైవేటు బస్సుల అక్రమ రవాణాకు అనుమతి ఇస్తుందన్నారు. ఆర్టీసీల నిర్వహణ ఖర్చుకు ఆదాయానికి మధ్య ఉన్న తేడాను ప్రభుత్వాలు తిరిగి చెల్లించడం లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మూలధన పెట్టుబడి పునరుద్ధరించాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందు వరుసలో ఉండి ఉద్యమించిన తెలంగాణ ఆర్టీసీ కార్మికుల పరిస్థితి నేడు దీనస్థితిలో ఉందన్నారు. 2019 ఆర్టీసీ సమ్మె తర్వాత ప్రభుత్వ, యాజమాన్యాలు తీవ్రమైన పనిభారాలకు వేధింపులను గురిచేస్తుందన్నారు.2017, 2021 వేతన సవరణలు జరగాల్సి ఉండగా కనీసం వాటి గురించి మాట్లాడే పరిస్థితి లేదన్నారు . ప్రైవేటు బస్సులను రద్దు చేసి ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. ఆర్టీసీ రక్షణ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించాలని రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానించారు. రాబోయే కాలంలో పెద్ద ఎత్తున కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి ప్రజా, కార్మిక పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాపాక లింగయ్య,నాయకులు వెంకటయ్య, ఎస్ డబ్ల్యు ఎఫ్ రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్, ఎస్.యం.యు డిపో కార్యదర్శి డి ఆర్ కుమార్, ఎస్ డబ్ల్యు ఎఫ్ రీజియన్ సహాయ కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రచార కార్యదర్శి డి.పర్శ రాములు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో ఇటీవల బండి రామ నరసయ్య అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం వారి కుటుంబ సభ్యులను టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి ,మాజీ సర్పంచ్ శంకరయ్య, మాజీ పాల సంఘం చైర్మెన్ దశరథ ,నాయకులు గణేష్, బిక్షపతి ,మస్తాన్ ,నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



19న మండల సర్వసభ్య సమావేశం

• ఎంపీడీవో గుత్తా నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

ఈ నెల 19న మండల సర్వసభ్య సమావేశం భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ ఆమోదంతో నిర్వహించనున్నట్టు భువనగిరి ఎంపీడీవో గుత్తా నరేందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులందరూ సకాలంలో హాజరుకావాలని, ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని తెలిపారు. మండల అధికారులు అందరూ ప్రతి శాఖకు సంబంధించిన సమగ్ర వివరాలతో సమావేశానికి హాజరుకావాలని, ఎవరికీ మినహాయింపు లేదని పేర్కొన్నారు.

ఆరోగ్య మిత్రల అవస్థలు

• 15,500 రూపాయలు జీతం
• పని భారం రెండు గంటలు పెంపు
• వేతన కేటాయింపులో తీవ్ర అన్యాయం

నవతెలంగాణ-ఆలేరురూరల్



ఆరోగ్యశ్రీలో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్య మిత్రలకు సరైన క్యాడర్ లేకపోవడంతో వేతన కేటాయింపులో తీవ్ర అన్యాయం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు రూ. 3500 వేతనంతో డిగ్రీ పీజీ అర్హతతో రోస్టర్ ప్రతిపాదికన ఆరోగ్య మిత్రులుగా నియమితులయ్యారు. కొన్ని ఏండ్లు గడిచిన వేతనం మాత్రం పెరగలేదు. తెలంగాణ రాష్ట్రం 2014లో ఏర్పడిన తర్వాత వేతనాలు పెంచాలని నిరవధిక సమ్మెలు చేశారు. ఆరోగ్య మిత్రలకు సరైన న్యాయం చేస్తామని వేతనాలు పెంచుతామని ప్రభుత్వం హామీ ఇచ్చింది తదనంతరం జరిగిన పరిణామ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు మూడు కేటగిరిగా విభజించి వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చింది. దీనికి సంబంధించిన ఆయా శాఖలకు ఉత్తర్వులు జారీ చేసింది. తమకు రెండవ కేటగిరీలో వేతనాలు పెంచుతారేమోనన్న ఆశ పడిన ఆరోగ్య మిత్రులకు నిరాశ మిగిలింది. కేటగిరి మొదటి స్థానంలో నివేదిక ప్రభుత్వానికి పంపించారు. అప్పుడు దాని ప్రకారం 15 వేల 500 రూపాయలు వేతనం ప్రారంభమైంది. తమకు వేతన విషయంలో అన్యాయం జరిగిందని ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. మంత్రులను అధికారులను కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఆరోగ్య మిత్రులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటివరకు కూడా దాని ఊసే లేకుండా పోయింది పలుసార్లు మంత్రులతో కలుస్తున్న న్యాయం లేకుండా పోయింది. చాలి చాలని జీతంతో ఉదయం లేచి 9 గంటల ప్రాంతంలో డ్యూటీకి వెళ్లాలంటే చాలా కష్టంగా ఉంది. తక్కువ జీతంతో పనిచేస్తున్నప్పటికీ ఏప్పటికైనా జీతం పెరగబోతుందేమో అన్న ఆశతో విధులు సాగిస్తున్నారు. అంతేకాకుండా పని భారం కూడా పెరుగుతుంది. 8 గంటలు చేయవలసిన డ్యూటీ అదనంగా రెండు గంటలు ఆయుష్మాన్ భారత్ పేరుతో ఎక్కువ చేయించుకుంటున్నారు. ఆరోగ్య శ్రీ లో చికిత్సలు పారదర్శకంగా ఉండేలా చికిత్స నిర్వహిస్తూ ఆరోగ్యశ్రీ పథకానికి ప్రపంచంలోనే మంచి గుర్తింపు రావడానికి ఆరోగ్య మిత్రుల కృషి మరువలేనిది.

పని భారం తగ్గించాలి
సుమ ఆరోగ్య మిత్ర

ప్రభుత్వం గతంలో ఎనిమిది గంటలు మాత్రమే పనిచేయాలని సూచించింది. ఇప్పుడు రెండు గంటలు అదనంగా పని చేయాలని ఆర్డర్ వేస్తున్నారు. గతంలో శారాజిపేట పిహెచ్‌సీ సెంటర్లోనే ఆరోగ్య మిత్ర సెంటర్ ఉండేది. కానీ ఆలేరుకు మార్చడంతో ఇబ్బందిగా ఉంది. శారాజిపేట గ్రామానికి చుట్టుపక్కల ఉన్న గ్రామ ప్రజలు పి ఎస్ సి సెంటర్ లో నమోదు చేసుకునే వారు చుట్టుపక్కల ఉండే ప్రజలు ఆలేరుకు రావడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. పాత పద్ధతిలోనే సెంటర్ శారాజిపేటలో ఏర్పాటు చేయాలి.

వేతనం సరిపోవడం లేదు
మొగులగని కటమయ్యా ఆలేరు ఆరోగ్య మిత్ర

కొలువు చేయబట్టి 16 సంవత్సరాలు అయితున్నప్పటికీ వేతనం మాత్రం పెంచడం లేదు 15,500 మాత్రమే నెలకు ఇస్తున్నారు కుటుంబం పోషించాలంటే నాన్న ఇబ్బందులు పడవలసి వస్తుంది ప్రభుత్వం జీతం పెంచుతామని చెప్పి ఇప్పుడు పెంచకపోవడం బాధాకరంగా ఉంది నిత్యవసర వస్తువులు పెంచడంతో ఇంట్లో పూట గడవడం ఇబ్బందిగా ఉంది ఇప్పటికైనా ప్రభుత్వం మా యందు దయ తలచి వేతనాలు పెంచాలి.

సంక్షేమబోర్డు రక్షణకోసం ఏప్రిల్ 5న చలో ఢిల్లీ

• బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం
• బీసీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకరం కోటంరాజు

నవతెలంగాణ-భువనగిరి



కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5 న ఛలో ఢిల్లీ కార్యక్రమంలో జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని బిసిడబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకరం కోటంరాజు కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్ లో జరిగిన భవన నిర్మాణ కార్మికుల యూనియన్ జిల్లా కమిటి సమావేశంలో కోటంరాజు పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన 1996 కేంద్ర చట్టం, 1998 సెస్సు చట్టం, 1979 అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పెంచిన నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని అన్నారు. నిర్మాణ రంగానికి ఉపయోగించే ముడి సరుకుల ధరలను తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గొరిగె సోములు, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, నాయకులు కూరెళ్ళ నర్సింహ, తూటి వెంకటేశం, పోతరాజు జహంగీర్, బొడ్డుపల్లి వెంకటేశ్, గాడి శ్రీనివాస్, వంగాల మారయ్య, ఎస్కె శ్రీను పాల్గొన్నారు.

వలిగొండజీపీలో జరిగిన అవినీతిపై డీఎల్‌పీఓ విచారణ



నవతెలంగాణ-వలిగొండ

మండల కేంద్రంలోని స్థానిక మేజర్ గ్రామపంచాయతీలో భారీ ఎత్తున నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆలేరు మండలం కాచారం గ్రామానికి చెందిన బర్మ శ్రీధర్ హైదరాబాదులో పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో శుక్రవారం చౌటుప్పల్ డీఎల్‌పీఓ సాధన వలిగొండ గ్రామపంచాయతీలో విచారణ నిర్వహించారు. బర్మా శ్రీధర్ మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం సమాచార హక్కు చట్టం కింద 2019 నుండి22 వరకు గ్రామపంచాయతీకి వచ్చిన వివిధ వరుల ద్వారా ఆదాయం వ్యయాలు బిల్లుల రూపంలో సమగ్ర సమాచారం ఇవ్వాలని దరఖాస్తు చేసినట్లు తెలిపారు ఆరు కోట్ల 66 లక్షల పైన ఆదోని వచ్చిందని ఎం బిల్లులు రికార్డులు మూడు కోట్లకు బిల్లులు చూపిస్తూ మిగతా మూడు కోట్లకు సరైన రికార్డులు ఏం బిల్లులు సమాచారం ఇవ్వడం లేదన్నారు అందులో భాగంగానే గ్రామపంచాయతీలో జరిగిన భారీ అవినీతికి విచారణ నిర్వహించాలని పంచాయతీరాజ్ కమిషనర్ కు కలెక్టర్కు వినతి పత్రం అందజేసినట్టు తెలిపారు మోటార్ల పనులలో అవినీతి బోరు ప్రెస్సింగ్ లో అవినీతి వైకుంఠధామం పల్లె ప్రగతి వనం నర్సరీ రైతు వేదిక అనేక అంశాలను అడ్వాన్స్ డబ్బులు డ్రా చేసుకొని పైన తెలిపిన పథకాలకు డబ్బులు వచ్చినా గ్రామపంచాయతీలో జమ చేయకపోవడం సంబంధం లేని వ్యక్తుల మీద లక్షలాది రూపాయలు డ్రా చేయడం అనేక అంశాలపై ఇతర నిర్వహించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు



బీర్ల ఫౌండేషన్ ఆర్థిక చేయూత

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట పట్టణం మూడవ వార్డులో కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన ఆకారపు ఎల్లయ్య ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయిన ఎల్లయ్య కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ సహాయంగా 50కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గుడ్ల నరేష్ కుమార్, బూడిద అయిలయ్య, బూడిద అంజయ్య, గోపి నాగరాజు, మోత్కుపల్లి రాము, బూడిద మధు, సుధాగాని రాజు, జంగ నాగేష్, బూడిద గణేష్ తదితరులు పాల్గొన్నారు.

' కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

• కలెక్టర్ పమేలాసత్పతి

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎం



ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలాసత్పతి అన్నారు . మండలంలోని కప్రాయపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం శిబిరాన్ని శు క్రవారం ఆకస్మికంగా ఆమె సందర్శించి పరిశీలించారు. శిబిరం వద్ద ప్రజలకు మందుల, కంటి అద్దాల పంపిణీ సేవలను ప్రజలను అడిగి ఆమె తెలుసుకున్నారు. రికార్డులను ఆమె పరిశీలించారు. అనంతరం గ్రామంలో ఉన్న నర్సరీని పరిశీలించారు హరితహారం కార్యక్రమంలో పంపిణీ చేయుటకు మొక్కలను సిద్ధం చేయాలని ఆమె సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్ఓ యాదగిరి డాక్టర్ విలియం కేరి ఆర్ఐ యాదగిరి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నిరుపేద కుటుంబానికి ఎంపీ ఆర్థికసాయం

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండలంలోని జానకిపురం గ్రామానికి చెందిన దడిద కృష్ణ ఇటీవల గుండె పోటుతో మరణించగా స్థానిక ఎంపీటీసీ మెర్రి బాలమ్మ బాలయ్య భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి భాధితకుటుంబానికి తన వ్యక్తిగత సహాయకులు సైదులుతో 50 వేలు పంపగా శుక్రవారం దడిద జ్యోతికి మండల కాంగ్రెస్ నాయకులతో కలసి అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి, స్థానిక ఎంపిటిసి మెర్రి బాలమ్మ బాలయ్య, సీనియర్ న్యాయవాది సామాజిక కార్యకర్త విద్యాసాగర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీమండల జిల్లా సీనియర్ నాయకులు చౌల్లరామారం సర్పంచ్ నిమ్మనగోటి జోజి ,పాశం సత్యనారాయణ, వల్లంభట్ల రవిందర్ రావు పాల్గొన్నారు

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఎమ్మెల్యే విఫలం

•ప్రజాసమస్యలపై పోరాటం చేస్తాం
• కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి



ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి విఫలమయ్యారని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. పట్టణంలో ప్రజా సమస్యల తెలుసుకొనేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హత్ సే హాత్ జోడ యాత్ర శుక్రవారం 23వ వార్డు ఇందిరానగర్ కోట మైసమ్మ గుడి నుండి ప్రారంభించారు. స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి హాత్ సే హాత్ జోడ యాత్ర ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. ఆనాడు ఇందిరాగాంధీ ఇచ్చిన ఇండ్లలోనే ఇప్పటివరకు నివాసముంటున్నారన్నారు. ఒక్క ఇంట్లోనే నాలుగు కుటుంబాలు జీవనం సాగిస్తున్న దుర్భరమైనటువంటి పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 40ఏండ్ల భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ యేతర ఎమ్మెల్యేలు గెలిచి పట్టణ అభివృద్ధి , స్లం ఏరియాలు వెనుకబడ్డ దళిత వాడలను నిర్లక్ష్యం చేయడానికి ముఖ్య కారణమన్నారు. రానున్న ఆరు నెలలో వచ్చే ఎన్నికలలో భువనగిరి పట్టణం అభివృద్ధి విషయంలో ప్రజల పట్ల నిర్లక్ష్యం చేసి తొమ్మిది సంవత్సరాల నుండి ప్రజల వైపు చూడని ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి డబ్బులు ఇచ్చి ఎన్నికలలో ఓట్లు వేసుకోవచ్చని అహంభావంతో ఉన్నాడన్నారు. నేడు కాంగ్రెస్ పార్టీకి ప్రజల ఆదరణ చూసి జీర్ణించుకోలేక ప్రజల మధ్యలోకి వచ్చిమభ్య పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆనాడు ఇందిరమ్మ ఇచ్చిన ఇండ్ల ప్రకారమే ఇండ్లను నిర్మాణం కోసం ఐదు లక్షలు ఇస్తామని తెలిపారు. జోడో యాత్రలో భాగంగా ఇందిరానగర్, దోబీవాడలకు ఇందిరమ్మ వాటర్ ప్లాంటును సొంత నిధులతో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ , మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్, పిసిసి డెలికేట్ తంగళ్ళపల్లి రవికుమార్, సత్యనారాయణ ,సోమయ్య,ఆదినారాయణ కొల్లూరి రాజు దర్గాయి దేవేందర్ నువ్వుల రాజు ,తోట మహేందర్ ,బట్టు మహేందర్ ,గోపే బాబు, బర్రె ప్రభాకర్, సాయి ,రాజేష్, లింగం ,పోచయ్య, జమ్మయ్య, నరసింహ ,కిష్టయ్య పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరించిన జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి

నవతెలంగాణ-భువనగిరి రూరల్



తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరీ అసిస్టెంట్ నూతన డైరీ ని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వి.కృష్ణ శుక్రవారం జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో మూగజీవాలకు సేవలు అందించడంలో, వాటి సంరక్షణకు ముందుండి రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు నాన్ గెజిటెడ్ వెటర్నియన్స్ కృషి అద్భుతమని కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ వి కృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందించడంలో వెటర్నరీ అసోసియేషన్ సేవలు మరువలేవన్నారు. టీఎస్‌వీజీఏ వెటర్నరీ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటరమణ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఏడి డాక్టర్ గోపిరెడ్డి, జిల్లా కార్యదర్శి భూషబోయిన నరసింహ యాదవ్, కోశాధికారి ఆర్ నరేష్, ఉపాధ్యక్షులు నల్లమసు ఉపేందర్ గౌడ్, నల్లమసు జహంగీర్, క్రాంతి రేఖ, శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మల్లేష్, రేణుక , మహేందర్, రేఖ పాల్గొన్నారు.

ఆయుష్ ఔషధ కిట్ల పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండల కేంద్రంలో శుక్రవారం ఆలేరు మండల హోమియో వైద్యాధికారి డాక్టర్ లలిత ఆధ్వర్యంలో, ఆలేరు బాలికల జెడీపీ పాఠశాలలోని అమ్మాయిలకు ఆయుష్ ప్రోగ్రామ్ ద్వారా హెల్త్ కిట్లనుమాజీ శాసనసభ్యులు జిల్లా ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆయుష్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ లింగ రాజుతో కలిసి ఆయన సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిర, ఆలేరు మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్, పల్లె సంతోష్ గౌడ్ పాల్గొన్నారు.





బాలికలకు హెల్త్ కిట్లు పంపిణీ

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామ హెూమియోపతి వైద్యాధికారి డాక్టర్ లలిత ఆధ్వర్యంలో శుక్రవారం ఆలేరు బాలికల ఉన్నత పాఠశాలలో అమ్మాయిలకు ఆయుష్ ప్రోగ్రామ్ ద్వారా ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆయుష్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ లింగరాజు, ఆలేరు మాజీ ఎమ్మెల్యే ,జడ్పిటిసి కుడుదుల నాగేష్ హెల్త్ కిట్లను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా మాట్లాడా ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా ,మండల కోఆప్షన్ సభ్యులు గౌస్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పల్లె సంతోష్ గౌడ్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితుల ఆందోళన

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

మండలంలోని లప్పనాయక్ తండలో శుక్రవారం బస్వాపూర్ డ్యాం వద్ద లప్ప నాయక్ తండ ప్రజలు చేస్తున్న ఆందోళన రెండో రోజుకు చేరుకుంది. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం అయిందని గ్రామ ప్రజలు డ్యాం పై రెండు రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ప్యాకేజీ తో పాటు, ఇళ్ల నష్టపరిహారం, భూమి నష్టపరిహారంతో పాటు దాతరపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని 294 సర్వే నెంబర్ లో ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రజలు ఆందోళనకు దిగారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి శంకర్ నాయక్, ఉపసర్పంచ్ మంక్యా నాయక్, బంజారా సంఘం రాష్ట్ర నాయకులు గోపి నాయక్, మోహన్, దసిరం నాయక్, గ్రామపంచాయతీ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.



నిధులు దుర్వినియోగం ఆరోపణలపై విచారణ

నవతెలంగాణ-గుండాల

మండలంలోని సీతారాంపురం గ్రామ సర్పంచ్ మలిపెద్ది మాధవి మాధవరెడ్డిపై వచ్చిన అవినీతి ఆరోపణలపై శుక్రవారం యాదాద్రి డీఎల్పీఓ కొమ్మగళ్ళ యాదగిరి విచారణ జరిపారు.గ్రామపంచాయతీ కార్యా లయంలో రికార్డులను పరిశీలించారు.గ్రామ సర్పంచ్ వాటర్ ప్లాంట్,చేపల చెరువు టెండర్, గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని గ్రామానికి చెందిన జోగు శ్రీశైలం 2023 ఫిబ్రవరి 20,27 తేదీల్లో కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు.ఈ నేపథ్యంలో డీఎల్పీఓ యాదగిరి గ్రామాన్ని సందర్శించి నిధుల దుర్వినియోగం పై ప్రాథమిక విచారణ జరిపారు.గ్రామంలోని వాటర్ ప్లాంట్,చేపల చెరువు టెండర్,గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగానికి పాల్పడ్డారని వచ్చిన ఆరోపణలపై ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం రికార్డులు సీజ్ చేసి సమగ్ర విచారణ చేసి జిల్లా కలెక్టర్ కి నివేదిక ఇవ్వనున్నట్లు డీఎల్పీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి ధనుంజయ,ఉప సర్పంచ్ పాలడుగు మల్లేష్ వార్డు సభ్యులు మలిపెద్ది మంజుల,కాలి వెంకన్న,కూరెళ్ల సుజాత,అరిగే సరస్వతి,ఏనిగే సోమయ్య,మచ్చ కమలమ్మ,పిల్లలమర్రి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



నాసిరకంగా సీసీరోడ్డు నిర్మాణపనులు

• రూ.10 లక్షలతో నిర్మాణం
• పగుళ్లుపట్టిన సీసీరోడ్డు

నవతెలంగాణ-భువనగిరిరూరల్



నాసిరకంగా సీసీ రోడ్డు పనులు చేపట్టడంతో పది రోజులకే పగుళ్లు పట్టిన సంఘటన మండల పరిధిలోని నమత్‌పల్లి గ్రామ శివారులోని శ్రీసుదర్శన లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద చోటుచేసుకుంది. వివరాలను పరిశీలిస్తే ..భువనగిరి ఎమ్మెల్యే సహకారంతో రూ.10 లక్షలు సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ఆలయ చైర్మెన్ అతికం లక్ష్మీనారాయణగౌడ్ ప్రభుత్వ అధికారులతో మాట్లాడి సీసీ రోడ్డు వేయించారు. 10 లక్షలతో సీసీ రోడ్డు పది రోజులకే పగులు రావడంతో ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన సిసి రోడ్డు పనులలో నాణ్యత ఈ విధంగా ఉంటే సాధారణంగా గ్రామాలలో చేపట్టే పనుల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం కాని పరిస్థితి మండలంలో నెలకొంది. దేవాలయ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే నిధులు మంజూరు చేసిన ఆలయ చైర్మన్ నాణ్యత లోపంతో పనులు చేపట్టడం వలన భక్తులు గ్రామస్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా 10 లక్షల సిసి రోడ్డు నిర్మాణానికి కొందరు దాతలు సిమెంటు ఇసుక ఇతర సామాగ్రి భక్తులు విరాళంగా అందజేసినట్లు సమాచారం. ఎమ్మెల్యే సహకారం భక్తుల విరాళాలు అందజేసినప్పటికీ నాసిరకంగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడంపై సర్వత్ర విమర్శలు వస్తున్నాయి.

ఈ విషయంపై భువనగిరి పంచాయతీరాజ్ ఏఈని వివరణ కోరగా నాణ్యత లోపం లేదని , నాణ్యత ప్రకారమే పనులు చేపట్టామని తెలిపారు.

పనులు నాణ్యతగా చేపట్టాలి
సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నరసింహ

గ్రామాల్లో దేవాలయాలు ఎక్కడ సిసి రోడ్డు పనులు చేపట్టిన నాణ్యతతో చేపట్టాలని, అధికారులు ఒత్తిళ్లకు తలకి పనులలో రాజీ పడవద్దు అన్నారు. సిసి రోడ్డు పనులు వేస్తే సంవత్సరాలకు ఉండవలసిన సిసి రోడ్ కేవలం 10, 20 రోజుల వ్యవధిలోనే పగుళ్లు పట్టడం వలన నాణ్యత గా పనులు చేపట్ట లేదనే విషయం అర్థం అవుతుందన్నారు.

బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా రాస్తారోకో

నవతెలంగాణ-నేరేడుచర్ల

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. సందర్భంగా ఆ పార్టీ పట్టణ,మండల అధ్యక్షులు సంకల మధ్య సత్యనారాయణరెడ్డి ప్రార్ధన బోయిన విజయకుమార్ లు మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ గన్ పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి నిరసన దీక్షను చేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ను బలవంతంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ, మండల ఉపాధ్యక్షులు ఉరిమిళ్ళ రామ్మూర్తి, అంబటి లెనిన్, జూలూరి అశోక్, ప్రధాన కార్యదర్శులు కొనతం నాగిరెడ్డి, దిద్దకుంట్ల విజయ్‌రెడ్డి, కార్యదర్శి రాజేష్‌రెడ్డి, కోశాధికారి గొడ్డేటి పవన్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు చింతలచెరువు సతీష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్‌రెడ్డి, దళిత మోర్చా అధ్యక్షులు ఉప్పెల్లిప్రవీణ్, గిరిజనమోర్చా అధ్యక్షులు బాలునాయక్, కొప్పుల ఉపేందర్‌రెడ్డి, కాల్వ సైదులు, చంచల కిరణ్, జొన్నలగడ్డ శ్రీను, పంగా ప్రభురాజ్, కాంపెల్లి నారాయణరెడ్డి, కడియం సతీష్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన సంపూర్ణ రామాయణ పారాయణం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాకేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీరామనవమి ప్రయుక్త సంపూర్ణ శ్రీ రామాయణ పారాయణాన్ని శుక్రవారం సంకటమోచన ఆంజనేయస్వామి సన్నిధిలో ఆలయ ప్రధానఅర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు ప్రారంభించారు.మొదటి రోజు సంక్షేప రామాయణం,శ్రీ రామాయణంలోని బాలకాండలోని కొన్ని సర్గలను పారాయణం చేశారు.ఈ సందర్భంగా వేణుగోపాలచార్యులు శ్రీరామ అష్టోత్తర శతనామార్చన కార్యక్రమం నిర్వహించారు.పారాయణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు,అన్నప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి అధ్యక్షులు టీఎస్‌వీ సత్యనారాయణ,బజ్జూరి కృష్ణయ్య, మంజుల, అరుణమ్మ జ్ఞానకుమారి, సుభాషిని, అరుణ, సరోజ, రమాదేవి, శ్యామల,తదితరులు పాల్గొన్నారు.

నేడు నియోజకవర్గ మైనారిటీల విస్తృత స్థాయి సమావేశం

పెద్దవూర :నేడు పెద్దవూర మండల కేంద్రంలోని న్యూ కిడ్స్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే నాగార్జున సాగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అనుబంధ మైనారిటీల విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని మండల కో-ఆప్షన్ సభ్యులు ఎస్కే.బషీర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మసీదులలో పనిచేసే మౌలానా మోజం ఇమాంలకు వేతనాలు ఇవ్వాలన్నారు. ప్రతీ రంజాన్ పండుగకు మసీదుల మంమ్మతులకు 50 వేలు కేటాయించాలని, అరుహులైన ముస్లిం మైనారిటీలకు ఇండ్లు, ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారు. సమస్యల సాధనకు జరిగే విస్తృత స్థాయి సమావేశానికి ముస్లిం మైనారిటీలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం నియోజకవర్గ నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతున్నదని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ముస్లిం మైనారిటీ మండల అధ్యక్షులు హైమద్ అలీ, జిల్లా నాయకులు ఎస్కే.అబ్బాస్, మస్తాన్, గౌస్మియా హబీ సాబ్, చాందు పాషా, అన్వర్ పాషా పాల్గొన్నారు.

కుమ్మర్ల సమస్యలు పరిష్కరిస్తా



నవతెలంగాణ-కోదాడరూరల్

కుమ్మర్ల సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కుమ్మరులు పట్టణంలో కవయిత్రి మొల్లమాంబ విగ్రహ ప్రతిష్ఠ,కుమ్మర్ల సంఘ కార్యాలయానికి సహకరించాలని విన్నవించు కున్నారు.దీంతో స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ విగ్రహ ఏర్పాటు, సంఘం కార్యాలయానికి సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మామిడి రామారావు, డాక్టర్ కొత్తపల్లి సురేష్, చలిగంటి రామారావు, శ్రీనివాస్, చలిగంటి ప్రసాద్, చలిగంటి రాజయ్య ,సిలువేరు నరసింహారావు, మొగిలిచర్ల అంజయ్య, బాడిస రమేష్, చలిగంటి మురళి, సూర్యనారాయణ బొడ్డుపల్లి శ్రీనివాస్, అఖిల్, లచ్చయ్య, రంగా, శివా, పాల్గొన్నారు.

ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

చెరువులు కుంటలు పూర్తిస్థాయిలో నిండి ఉన్నందున ఆ ప్రాంతాలలో ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. పట్టణంలోని ఎర్రకుంట చెరువులో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన నేలపట్ల సాత్విక్ మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం సందర్శించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాత్విక్ మృతి చాలా బాధాకరమన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. విద్యార్థులకు ఒక్క పూట పాఠశాలలు నిర్వహిస్తున్నందున వారి తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు పాఠశాలలో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



ఎమ్మెల్సీ కవిత హైడ్రామాలో ఆంతర్యం ఏంటో...?

నవతెలంగాణ-నకిరేకల్

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవిత ఈడీ విచారణకు హాజరై తన నిజాయితీని నిరూపించుకోవాలని టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈడీ విచారణకు హాజరవుతానన్నా ఎమ్మెల్సీ కవిత అత్యవసరంగా తన నిర్ణయాన్ని మార్చుకొని అనారోగ్య కారణాల వల్ల విచారణకు రాలేనని హైడ్రామ చేయడంలో గల ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ అనారోగ్యంతో ఉన్న కూడా ఈడీ ముందు హాజరయ్యారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. లిక్కర్ కేసులో ఎలాంటి తప్పు చేయనప్పుడు విచారణకు భయమెందుకన్నారు. వెంటనే ఈడీ ముందు హాజరై నిజాయితీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఇంటివద్దకే రాములోరి తలంబ్రాలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

భద్రాచలంలో రానున్న శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించే సీతారాముల కల్యాణం చూడలేని భక్తులకు స్పీడ్ పోస్ట్ ద్వారా పవిత్రమైన కల్యాణ తాళంబ్రాలు, ముత్యాల తాళంబ్రాలు ఇంటివద్దనే పొందవచ్చని హుజూర్‌నగర్ పోస్టల్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ జి సందీప్ పేర్కొన్నారు.శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో సీతారామచంద్ర దేవాలయంలో జరిగే కల్యాణం సందర్భంగా తాళంబ్రాలు కావాల్సిన వారి కోసం తపాలాశాఖ రెండుమూడేండ్లుగా సన్నాహాలు చేస్తుందన్నారు.అంత్రాలయ అర్చన తలంబ్రాలకు రూ.450లకు, ముత్యాల తలంబ్రాలకు రూ.150లకు స్థానిక తపాలా కార్యాలయాల్లో చెల్లించిన భక్తుల స్పీడ్ పోస్ట్ ద్వారా ఇంటి వద్దనే అందిస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సద్దల చెరువుకట్ట నిర్మాణంలో నాణ్యత నిల్

నవతెలంగాణ-సూర్యాపేట



ఎనిమిదేండ్లుగా సద్దలచెరువు సుందరీకరణ పేరుతో కోట్ల రూపాయలు కేటాయించామని చెప్పుకునే అధికార పార్టీ నాయకులు నాణ్యతాపమాణాలు మరిచి కమీషన్ల మీదనే దృష్టి పెట్టారని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జి ధర్మార్జున్ ఆరోపించారు.తెలంగాణ జన సమితి నాయకులతో కలిసి శుక్రవారం స్థానిక సద్దలచెరువు కట్టను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే నిర్మాణ నాణ్యత మీద కూడా పెడితే బాగుండేదన్నారు.ఒకవైపు నిర్మాణ పనులు సాగుతుండగానే రేయిలింగ్ కుంగి పోతున్నదని, మరోవైపు చెట్లు నాటక ముందుకే కట్టకు అమర్చిన సిమెంట్ బిల్లలు పగిలిపోతున్నాయని ఆరోపించారు.నియోజకవర్గంలో ప్రతి అభివృద్ధి పని అవినీతితో కూరుకుపోతుందని విమర్శించారు.సద్దల చెరువు కట్ట నిర్మాణ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు గట్ల రమాశంకర్, జిల్లా అధ్యక్షులు మాంద్ర మల్లయ్యయాదవ్,పట్టణ అధ్యక్షులు బంధన్‌నాయక్, జిల్లా నాయకులు బొడ్డు శంకర్, ఎస్టీ సెల్ నాయకులు దేవత్‌సతీష్, మైనార్టీ నాయకులు ఖలీల్, నక్కసాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం 11గంటలకు ఎంపీపీ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ శంకరయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సమావేశానికి మండలపరిధిలోని అన్ని శాఖల అధికారులు, గ్రామాల సర్పంచులు, మండల ప్రాదేశిక సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

విద్యార్థి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

నవతెలంగాణ-చివ్వెంల



మండలకేంద్రంలోని బీసీ గురుకుల పాఠశాలలో వాటర్‌ట్యాంక్ గోడ కూలి చనిపోయిన పవన్ కుటుంబానికి ప్రభుత్వం వెంటనే రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్ డిమాండ్ చేశారు.శుక్రవారం సంఘటన జరిగిన వసతిగృహాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు.గాయపడిన విద్యార్థులకు కార్పొరేట్ హాస్పిటల్‌లో ఉచితంగా ప్రభుత్వమే చికిత్స చేయించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఏర్పడి 9 ఏండ్లవుతున్నా గురుకుల పాఠశాలలకు పర్మినెంట్ భవనాలు కట్టలేదని ఆరోపించారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పఠాన్‌సమీర్, ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షులు లాలూనాయక్,ఎస్‌టీ సెల్ మండలఅధ్యక్షులు మహేందర్ నాయక్, మండల నాయకులు ధరావత్ పాండునాయక్, సోషల్‌మీడియా ఇన్‌చార్జి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

దళితబంధును పైలెట్ ప్రాజెక్టుగా ప్రకటించాలి

నవతెలంగాణ-నాగారం

మండలాన్ని దళితబంధు పైలెట్ ప్రాజెక్టుగా ప్రభుత్వం ప్రకటించాలని కాంగ్రెస్ ఎస్సీసెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఈదుల రమేష్‌చంద్ర డిమాండ్ చేశారు.శుక్రవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.నియోజకవర్గంలోని అన్ని మండలాలకు ఒకేసారి దళితబంధు పథకం ఒకేసారో అందాలని సూచించారు.ఈ పథకం లబ్దిదారులకు నేరుగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

ప్రవీణ్‌కుమార్ అరెస్టును నిరసిస్తూ రాస్తారోకో

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మండలకేంద్రంలో ప్రవీణ్‌కుమార్ అక్రమ అరెస్టును ఖండిస్తూ బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రాస్తారాకో నిర్వహించారు.ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి రాపోలు నవీన్‌కుమార్ మాట్లాడుతూ నిరుద్యోగుల పక్షాన దీక్ష చేస్తున్న బహుజన్



నేరేడుచర్లలో...

సమాజ్ పార్టీ రాఆష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అరెస్టును ఖండించారు.ప్రభుత్వం వెంటనే భేషరతుగా ప్రవీణ్‌కుమార్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకుండా ప్రశ్నాపత్రాల లీకేజీలను సమర్థిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల పాలిట కాలయమునిగా మారిందని ఆరోపించారు.ప్రవీణ్‌కుమార్ నిరాహార దీక్ష చేస్తే అరెస్టు చేయడం



హుజూర్‌నగర్‌లో...

ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ.కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జీలకర్ర రామస్వామి, పట్టణ అధ్యక్షుడు కర్రీ సతీష్‌రెడ్డి, మండల కన్వీనర్ పెద్దపంగు సురేష్‌బాబు, అమరవరపు వెంకటేశ్వర్లు, బీవీఫ్ కన్వీనర్ ప్రేమ్‌కుమార్, పోలె వెంకటేశ్వర్లు, రాంశ్రీను, అదిమల్ల బాబు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణకేంద్రంలోని మిర్యాలగూడ రోడ్డు నందు బహుజన సమాజ్‌వాది పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు మందరవి ఆధ్వర్యంలో బీ ఎస్ పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆమరణ నిరాహార దీక్షకు మద్దతుగా ఆయన అరెస్టుకు నిరసనగా నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి సుబ్బుగౌడ్,కన్వీనర్ మండే రఘు,మట్టపల్లి వీరాంజనేయులు, అభిలాష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలో గురువారం సాయంత్రం కురిసిన అకాల వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలను శుక్రవారం నాంపల్లి తహసీల్దార్ చిలుకూరి లాల్ బహదూర్, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌గౌడ్, ఉద్యానవన అధికారి శ్వేత పరిశీలించారు. నాంపల్లి, కేతపల్లి, గట్టుమల్లేపల్లి, మహమ్మదాపురం, పెద్దాపురం, గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి వరి - 188, వేరుశనగ - 4, వుచ్చ - 180, మొక్కజొన్న - 1, బత్తాయి బత్తాయి - 100, నిమ్మ- 10, మునగ - 1, కూరగాయల పంటలు - 50, మామిడి - 60, బొప్పాయి - 25, ఎర్ర మిర్చి - 55, పత్తి - 4, జొన్న - 19, బొబ్బరి 3, సజ్జ - 1 ఎకరాలలో పంటలకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చిందని తుది నివేదిక తయారుచేసి ఉన్నతాధికారులకు పంపించి రైతులకు నష్టపరిహారం అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారులు కవిత, అనూష తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మర్రిగూడ మండల పరిధిలోని ఎర్రగండ్లపల్లి అజ్జలాపురం, వెంకెపల్లి గ్రామాలలో గురువారం కురిసిన వడగండ్ల వాన ప్రభావంతో నష్టపోయిన పంట పొలాలను శుక్రవారం మండల అగ్రికల్చర్ ఏవో ఆవుల స్పందన పరిశీలించారు. మండలంలో మొత్తం 173 ఎకరాలలో వరి, 80 ఎకరాలలో వండ్ల, కూరగాయల తోటలకు నష్టం వాటిల్లిందని, సంబంధిత నివేదికను పైఅధికారులకు పంపించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

తాజా ఆహార రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నల్లగొండ



నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో తాజా ఆహార్ రెస్టారెంట్‌ను నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శ్రీకాంత్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు రుచికరమైన ఆహార టిఫిన్లు అందుబాటులో ఉన్నాయని, పట్టణ ప్రజలు సద్వినియోగపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్లు ఆలకుంట్ల నాగరత్నం రాజు, పల్లా ప్రవీణ్ రెడ్డి, కౌన్సిలర్లు ఉట్కూరి వెంకట్ రెడ్డి, ప్రదీప్‌నాయక్, వట్టిపల్లి శ్రీనివాస్, బొజ్జ నాగరాజు, కంకణాల నాగిరెడ్డి, సాయి, రావుల శ్రీనివాస్‌రెడ్డి, దోనాల నాగార్జున్‌రెడ్డి, వంగాల అనిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈతలకు వెళ్లే వారు జాగ్రత్తవహించాలి

నవతెలంగాణ-నల్లగొండ

వేసవికాలం సమీపిస్తున్న తరుణంలో చిన్న పిల్లలు, యువకులు ఈత సరదా కోసం వెళ్లి ప్రమాదాల బారినపడే అవకాశాలు ఉన్నాయని, ఈతలకు వెళ్ళే వారు జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ కే. అపూర్వరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని, బావులు, చెరువులు, కాల్వల వద్ద ఈత చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో పాఠశాలలు లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో యువకులు, పిల్లలు స్నేహితులతో కలిసి ఈత సరదా కోసం వెళ్లే సమయాల్లో జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు.

ఉద్యోగాల భర్తీలో విఫలమైన ప్రభుత్వం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నిరుద్యోగుల ఆత్మబలి దానాల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో నేడు నిరుద్యోగుల పాలిట కేసీఆర్ ప్రభుత్వం శాపంగా మారిందని, విద్యార్థులను, నిరుద్యోగులను ఏమాత్రం పట్టించుకోకుండా ఉద్యోగాల భర్తీ చేయడంలో విఫలమైందని ఏబీవీపీ విద్యార్థి నాయకులు అఖిల్, ఉదయ్ విమర్శించారు. ప్రశ్నపత్రాల లీకేజీలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని, లీకేజీల వెనుక ఉన్న ప్రభుత్వ పెద్దలను, అధికారులను అరెస్టు చేయాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడారు. టీఎస్‌పీఎస్సీ చైర్మెన్, కార్యదర్శులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు రాకేష్, చారి, జోత్స్న, హరిత, నందిని, చంద్రిక, తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో యువకుడు మృతి

నవతెలంగాణ-నల్లగొండ

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి చెందిన సంఘటన పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న టీఎస్ ఆగ్రో ఇండస్ట్రీస్ పెట్రోల్ బంక్‌లో శుక్రవారం జరిగింది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగంతుల శ్రీకాంత్ (25) గత కొద్దిరోజులుగా నూతనంగా ఏర్పాటు చేసిన బంక్‌లో పని చేస్తూ గురువారం ఉదయం 10 గంటలకు డ్యూటీకి వెళ్లగా రాత్రి కూడా అక్కడే ఉండి శుక్రవారం తెల్లవారుజామున డ్యూటీలో ఉదయం పెట్రోల్ స్టాక్ ట్యాంక్ నందు ఇనుప రాడుతో చెక్ చేసే క్రమంలో వెనక ఉన్న ట్రాన్స్ ఫార్మర్ తగిలి కరెంట్ షాక్ కొట్టి కింద పడి పోగా అకస్మాత్తుగా స్థితిలోకి వెళ్లాడని తెలిపారు. అందులో పని చేస్తున్న సిబ్బంది వెంటనే అతన్ని ఓ ప్రయివేట్ హాస్పిటల్‌కి తీసుకు పోగా అప్పటికే మరణించాడని తెలిపారు. మృతిడి తండ్రి నల్లగంతుల దశరథ పట్టణ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు టూ టౌన్ ఎస్ఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-నల్లగొండ



గుర్తు తెలియని మహిళ మృత దేహం నల్లగొండ మండల పరిధిలోని మర్రిగూడ ఏఎమ్ఆర్‌పీ కాల్వ కట్టపైన లభ్యమైంది. స్థానికుల సమాచారం మేరకు నల్లగొండరూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మహిళ మృతి పట్ల సమాచారం సేకరించారు. మృతురాలు వయసు సుమారు 30-35 సంవత్సరాలుగా ఉంటుంది. ఈ మృతురాలి వివరాలు తెలిస్తే నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై 9440795658, 8712670177లకు సమాచారం తెలియజేయాలని పోలీసులు తెలిపారు.

సజావుగా ఇంటర్ పరీక్షలు

- పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



జిల్లాలో ఈ నెల 15వ తేదీ నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగుతున్నాయని జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ ప్రభుత్వ బాలికల గురుకుల కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలో గదులలో తిరుగుతూ పరీక్ష నిర్వహణ తీరును నిశితంగా గమనించారు. విద్యార్థుల హాజరు శాతం, పరీక్ష కేంద్రంలో మౌలిక వసతులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, పరీక్షలు సజావుగా జరిగేందుకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. జిల్లాలో శుక్రవారం జరిగిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పరీక్షకు 13,656 మంది జనరల్ విద్యార్థులకు గాను 13,159 మంది విద్యార్థులు హాజరు కాగా 497 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. 1,797 మంది ఒకేషనల్ విద్యార్థులకుగాను 1,643 మంది విద్యార్థులు హాజరు కాగా 154 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొత్తంగా 15,453 మంది విద్యార్థులకుగాను 14,802 మంది హాజరై పరీక్షలు వ్రాయగా, 651 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ఎక్కడా మాల్ ప్రాక్టీసు కేసులు కాలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ విద్యాధికారి దస్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత వృత్తి రక్షణకోసం ఉద్యమిద్దాం

- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు

నవతెలంగాణ-మిర్యాలగూడ



కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని కోరుతూ కొనసాగుతున్న కల్లుగీత కార్మిక సంఘం పాదయాత్ర మూడవ రోజు శుక్రవారం తడకమళ్ళ గ్రామానికి చేరుకున్న సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు మాట్లాడుతూ కలుగీత కార్మికులకు గీతన్న బంధు ఇవ్వాలని,పెన్షన్ 5వేలకు పెంచాలని, ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని, గీతన్న బీమా, ప్రతి సొసైటీకి తాటి, ఈత చెట్లను పెంచి గీత కార్మికులకు ప్రమాదాలు జరగకుండా చూడాలని, సేఫ్టీ మోకులు తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. కల్లు గీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న మాట్లాడుతూ 2022 -23 బడ్జెట్‌లో టాడి కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి గీత కార్మికులకు ఇస్తానన్న హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర బృందం మొక్తాల లింగస్వామి, పామనగుల్ల అచ్చాలు, అంజయ్య, కాసాని సత్తయ్య, సైదులు, ధనంజయ, భూపతి శ్రీనివాస్ సోషల్ మీడియా, తడకమళ్ల గ్రామ మాజీ సర్పంచ్ సైదమ్మ, చెనగోని లక్ష్మయ్య, బొమ్మగాని మల్లయ్య, చెనగోని నాగయ్య యాదగిరి, అనంతుల వెంకన్న, అనంతుల రాంబాబు, దుర్గయ్య, పాలకూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ నాయకులను విడుదల చేయాలి

- బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జే.రాజు

నవతెలంగాణ-మిర్యాలగూడ

అరెస్టు చేసిన బీఎస్పీ నాయకులను వెంటనే విడుదల చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జే.రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానికంగా పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఏఈ పరీక్షల ప్రశ్నాపత్రం లీక్ అయిందని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ఆందోళన చేసిన బీఎస్పీ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం సరైనది కాదన్నారు. వారిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి బే షరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నపత్రాలను లీక్ చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఎంతోమంది విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు రాశారని, ప్రశ్న పత్రాలు లీక్ చేయడం వల్ల వారి ఆశలపై నీళ్ళు చల్లినట్లయిందన్నారు. పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రమేష్, జిల్లా కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు, అంకె పాక కోటేష్, విశ్వనాథం, శ్రీదేవి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయండి

నవతెలంగాణ-పెద్దవూర

బీసీల డిమాండ్ల సాధనకై ఈనెల 28న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో జరుగనున్న ధర్నాను విజయవంతం చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల ఆంజనేయులు యాదవ్ తెలిపారు. శుక్రవారం పెద్దవూరలో మాట్లాడుతూ దేశంలో 62 శాతం జనాభా కలిగిన బీసీలకు ఒక మంత్రిత్వ శాఖ లేకపోవడం శోచనీయమన్నారు. బీసీ రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతనే మహిళా బిల్లు ఆమోదించాలని, లేనిపక్షంలో బీసీ మహిళలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి బీసీల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు.

నల్లగొండరూరల్ : ఈనెల 27, 28 తేదీలలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు నల్లగొండ నియోజక వర్గ ఇన్‌చార్జి బకరం శ్రీనివాస్ మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించి ఆమోదింపచేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 27, 28 తేదీలలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఎంఎస్పీ ఆధ్వర్యంలో మహాధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు.

'ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అరెస్టును ఖండిస్తున్నాం'

నవతెలంగాణ-నాంపల్లి

టీఎస్‌పీఎస్సీ నిర్వహించే పరీక్షల పేపర్ లీకేజీ విషయంలో చైర్మెన్ వెంటనే రాజీనామా చేయాలని, ముఖ్యమంత్రి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నిరాహార దీక్షకు పూనుకుంటే ప్రభుత్వం కుట్రపూరితంగా పోలీసుల చేత అరెస్టు చేయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఎస్పీ నాంపల్లి మండల అధ్యక్షులు పల్లేటి వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకూ, నిరుద్యోగుల పక్షాన బీఎస్పీ అండగా నిలబడుతుందని, అక్రమ అరెస్టులతో ఈ పోరాటాన్ని ఆపలేరని తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన లపంగి రత్నం, శ్రీలతల కుమారుడు చిన్ను (1) గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో హైదరాబాద్ కొత్తపేట పారామిత ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తక్షణ సహాయంగా దళిత బంధు జిల్లా డైరెక్టర్ లపంగి నరసింహ ద్వారా పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లపంగి వెంకటేష్, వడ్డే నరేష్, లపంగి కృష్ణ, లపంగి అనంతం, తదితరులు పాల్గొన్నారు.



ఫార్మ కంపెనీ పనులు నిలిపివేయాలి

నవతెలంగాణ-చండూర్

ఫార్మ కంపెనీ పనులను నిలిపివేయాలని గట్టుప్పల మండలం బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఇడం కైలాసం అన్నారు. శుక్రవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. గట్టుప్పల గ్రామంలో నిర్మిస్తున్న ఫార్మా కంపెనీని నిలిపివేయాలని గత ఆరు సంవత్సరాలుగా ఉద్యమిస్తున్న సందర్భంలో రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు కేటీఆర్ చొరవతో జిల్లా కలెక్టర్ కంపెనీ పనులు నిలిపివేయాలని ఆదేశించారు. ఆ ఆదేశాలను హైకోర్టు నిలిపివేసినందున, తిరిగి పనులను కాంతి ఫార్మా చేపడుతున్న విషయమై మరొకసారి కేటీఆర్‌ని కలిసి ఆపించాలని కోరుతామని చెప్పారు. ఒకవేళ సాధ్యం కాకపోతే తిరిగి అన్ని పక్షాలతో కలిసి ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పోరెడ్డి ముత్తిరెడ్డి, మాదగాని రమా శంకర్, జై గౌడ నియోజక వర్గ ఇంచార్జ్ రాయల్‌గౌడ్, పిట్ట కృష్ణ, లింగస్వామి, పగిళ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహిళ అధ్యక్షురాలిగా సుమతి

నవతెలంగాణ-చండూర్



భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి నల్లగొండ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా చండూరు మండలం కస్తాల గ్రామానికి చెందిన గుడిపల్లి సుమతి నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికైన గుడిపల్లి సుమతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియామకానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుల నియామకం

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

భువనగిరి మండల కాంగ్రెస్ కోర్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులను ఉత్సాహంగా ఎన్నుకుంటున్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో గ్రామ శాఖ కమిటీల పేరుతో హడావిడి కనబడుతుంది. సూరేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులుగా ఎండి గులాం రసూల్, ఉపాధ్యక్షులుగా చెమడాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా మధుగాని హరీష్, ఆకుతోట బాయి తండా గ్రామ శాఖ అధ్యక్షులుగా కేతావత్తు ఉమ్లా నాయక్, ఉపాధ్యక్షులుగా మెగా వత్తు నరేష్, ప్రధాన కార్యదర్శిగా కేతావత్తు నరేందర్, పచ్చర్లబోడు తండా గ్రామ శాఖ అధ్యక్షులుగా బానోతు నరసింహ, ఉపాధ్యక్షులుగా దేవసోతు నరేష్, ప్రధాన కార్యదర్శిగా జాట్రొత్తు లచ్చిరాం, రెడ్డి నాయక్ తండ గ్రామ శాఖ అధ్యక్షులుగా భూక్య రఘు, ఉపాధ్యక్షులుగా భూక్య శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా భూక్య సక్రు , వడయిగుడం గ్రామ శాఖ అధ్యక్షులుగా ముద్దసాని ఉపేందర్ , ఉపాధ్యక్షులుగా చుక్కల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా కోట మల్లికార్జున్ లను కార్యకర్తల సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల కోర్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి కోర్ కమిటీ నాయకులుమాట్లాడుతూ రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలిమినేటి కృష్ణారెడ్డి,చిక్కుల వెంకటేశం, నానం కృష్ణ, పాశం శివానంద్, మట్ట శంకర్ బాబు, వల్లందాసు ఆదినారాయణ, విటల్ వెంకటేష్, పార్టీ సీనియర్ నాయకులు కోట పెద్ద స్వామి, రాసాల నరసింహ, పిట్టల రజిత పాల్గొన్నారు.

'తప్పు చేస్తే సీఎం బిడ్డ అయినా శిక్ష తప్పదు'

నవతెలంగాణ-మోత్కూర్

తప్పు చేస్తే సీఎం బిడ్డ అయినా శిక్ష అనుభవించక తప్పదని బీజేపీ యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షుడు బయ్యని చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం మోత్కూర్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో అధికారం చేపట్టిన కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని అన్ని విధాల దోచుకుంటూ ప్రజల ఆశలను అడియాశలు చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ కూతురు ఎమ్మెల్సీ కవిత లిక్కర్ దందా చేసి దేశ స్థాయిలో తెలంగాణ ఆడబిడ్డల పరువు తీసిందని విమర్శించారు. ఈ సమావేశంలో రైల్వే బోర్డు మెంబర్ కొణతం నాగార్జునరెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, మున్సిపాలిటీ అధ్యక్షుడు బయ్యని రాజు పాల్గొన్నారు.

వినయ్ బాబు మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

అరుణాచల్ ప్రదేశ్‌లో ఆర్మీ హెలీకాప్టర్ ప్రమాద ఘటన లో ఆర్మీ లెఫ్టినెంట్ కల్నల్ శ్రీ వినయ్ భాను రెడ్డి(యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు నియోజకవర్గం, బోమ్మలరామరాం కి చెందిన) ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని సుధాగాని ఫౌండేషన్ చైర్మెన్‌సుధా గాని హరిశంకర్ గౌడ్ శుక్రవారం విలేకరులకు ప్రకటనలో తెలిపారు.ఆయన మరణం పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మ కి శాంతి చేకూరాలని తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకునికి పరామర్శ



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి బోడుప్పల్ లోని శ్రీకర హాస్పిటల్ చికిత్స పొందుతున్న బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ కుమారుడు సాయికృష్ణ ని భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు ,డాక్టర్ శ్రీ బూర నర్సయ్య గౌడ్ తో కలిసి, బీజేపీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్‌పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవ తెలంగాణ-మోత్కూర్

మోత్కూరు మండలం పాలడుగు గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యాశాఖ మంత్రిగా డి.వాణి, కలెక్టరుగా కె.కావేరి, డీఈవోగా పి.దివ్య, ఎంఈవోగా ఎం.మణికంఠ, హెచ్ఎం కె.మనికేశవ్ తో



పాటు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా విద్యార్థులు ఆకట్టుకున్నారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం గడిగల మురళీధర్, టీచర్లు అశోక్, జబీనా, లింగయ్య పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు

నవతెలంగాణ - రాజాపేట

మండలంలోని పాముకుంట గ్రామంలోని రైతు వేదికలో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం మండల వ్యవసాయ అధికారి మాధవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె సందర్భంగా మాట్లాడుతూ సంప్రదాయ పంటలైన వరి సాగు నుండి అధిక ఆదాయం అదేవిధంగా ఆయిల్ ఫామ్ పంట సాగు దిశగా రైతులు ముందుకు రావాలని కోరారు. మండలంలో ఇప్పటివరకు 145 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారన్నారు. ఈనెల వరకు మరో 250 ఎకరాలలో సాగు చేయడానికి రైతులను గుర్తించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొంటా ఎంపీటీసీ ఎడ్ల నరేష్ రెడ్డి సింగారం సర్పంచ్ కర్ణ కరుణాకర్ రెడ్డి ఉపసర్పంచ్ ఏఈఓ అంజయ్య ఉద్యానవన అధికారి మౌనిక తదితరులు పాల్గొన్నారు.



గ్రూప్-1 పరీక్ష పేపర్ లీకేజీ పై సమగ్ర విచారణ జరపాలి

నవతెలంగాణ-మోత్కూర్

గ్రూప్ వన్ పరీక్ష పేపర్ల లీకేజీ పై టీఎస్పీఎస్సీ తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, పేపర్ల లీకేజీ పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ లక్షలాది మంది నిరుద్యోగులు ఉద్యోగాలకు కోచింగ్ ల కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి ఎన్నో ఇబ్బందులు పడి చదువుకుంటున్నారని, సకాలంలో నోటిఫికేషన్లు రాక, వచ్చిన నోటిఫికేషన్‌లకు పరీక్షల పేపర్లు లీకేజీ చేసి అమ్ముకుంటూ వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన టీఎస్ పీఎస్సీ చైర్మన్, కార్యదర్శితో పాటు మొత్తం సభ్యులను తొలగించాలని, లీకైన పేపర్ పరీక్షలను రద్దు చేసి మళ్లీ పరీక్షలు నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి రోటరీ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని హోటల్ క్లబ్ జిల్లా గవర్నర్ తాళ రాజశేఖర్ రెడ్డి కొనియాడారు శుక్రవారం గవర్నర్ అఫీషియల్ విజిట్ కింద భువనగిరిలో పర్యటించారు. స్థానిక మోటల్ వివేరా నందు తాళ్ల రాజశేఖర్ రెడ్డి జిల్లా గవర్నర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి భువనగిరి రోటరీ క్లబ్ చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో బండారు శ్రీనివాసరావు అధ్యక్షులు, గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి అసిస్టెంట్ గవర్నర్, కార్యదర్శి కరిపే నర్సింగరావు వెంట ఉన్నారు.ఈ కార్యక్రమంలో డా. తిరునగరి రంగయ్య పి డి జి, డా. బుచ్చిరెడ్డి చైర్మన్ మెంబర్షిప్ ఎక్స్టెన్షన్ తెలంగాణ రీజియన్, మాజీ అధ్యక్షులు శెట్టి బాలయ్య యాదవ్, దిడ్డి బాలాజీ, కోక్కలకొండ నిమ్మయ్య, చెన్న లక్ష్మణ్, కోశాధికారి భోగ హరి కృష్ణ, ఎన్నిక అధ్యక్షులు డా. వెంకట సురేష్ కుమార్, ఎన్నిక కార్యదర్శి పలుగుల ఆగేశ్వరరావు, క్లబ్ ఉపాధ్యక్షులు పడమటి జగన్మోహన్ రెడ్డి, సీనియర్ సభ్యులు బేలీదే వెంకటేష్ , సిడబ్ల్యూసి చైర్మన్ బండారు జయశ్రీ, పాల్గొన్నారు.


ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ నూతన మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుల ఎన్నికకు నోటీసు జారీ చేయడం జరిగిందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మందడి ఉపేందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల అధికారిగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని నామినేట్ చేయనున్నట్టు తెలిపారు. ఎన్నికల నోటీస్ ప్రకారము నామినేషన్లకు ఈనెల 18 తేదీ నుండి 24 వ తేదీ వరకు ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు జిల్లా గ్రామీణ అభివృద్ధి కార్యాలయం, కలెక్టరేట్ కాంప్లెక్స్ , రాయగిరి, భువనగిరి లో స్వీకరించబడుతాయని తెలిపారు. నామినేషన్ల పరిశీలన 24 వ తేదీన మధ్యాహ్నం 2.00 గంటలకు, నామినేషన్ల ఉపసంహరణకు 25 వ తేదీన ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం 1.00 వరకు జరుగుతుందని తెలిపారు. ఎన్నికలు 29 వ తేదీ ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరుగుతుందని, ఓట్ల లెక్కింపు 29 వ తేదీన మధ్యాహ్నం 2.00 గంటల నుండి ప్రారంభమవుతుందని, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులందరికీ తెలియజేస్తున్నట్లు తెలిపారు.

బాలమ్మకు ఘన నివాళి

నవతెలంగాణ -ఆలేరుటౌన్



మండల కేంద్రంలో శుక్రవారం, సీనియర్ పీఈటీ ఆలేటి బాలరాజు మాతృమూర్తి ఆలేటి బాలమ్మ ఇటీవల మరణించినందున, చిత్రపటానికి ఆలేరు మాజీ శాసనసభ్యులు, జెడ్పీ ఫ్లవర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ ఆమె చిత్రపటాని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు ఎండి గౌస్,అలేటి లింగం తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయపరికరాల షోరూంను ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-ఆత్మకూర్ఎం



మండలకేంద్రంలోవ్యవసాయ ఆధునిక పరికరాల ఎస్ ఎల్ ఎన్ ఎస్ అగ్రిగోటచ్ ఎంటర్ప్రైజెస్ షోరూమ్ ను స్థానిక ఎంపీపీ తొండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీలర్లు మల్లం సత్యనారాయణ, రంగ సత్యనారాయణ మాట్లాడుతూ వరి, గోధుమ, మొక్కజొన్న, పొద్దు తిరుగుడు తో పాటు అన్ని రకాల విత్తన శుద్ధి యంత్రాలు, పంటలకు పిచికారి చేసేందుకు కోసం డ్రోన్స్, అన్ని రకాల డ్రోన్స్ స్పేర్ పార్ట్స్ తమ డీలర్ షిప్ ద్వారా అతి తక్కువ ధరకు లభించునని ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని వారుకోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయి కోడె నగేష్ ఎంపీటీసీ యాస కవిత రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ నాయకులు యాస లక్ష్మారెడ్డి, బొబ్బలి ఇంద్రారెడ్డి, నాతిరాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ- వలిగొండరూరల్



మండల పరిధిలోని నాతాళ్లగూడెం గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిది నుండి వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.1 లక్ష 8 వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులు ఉలిపె శిరీష కు రూ.80,000, జెట్ట నర్సింహ కు రూ. 28,000 వేలు బీఅర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్వర్యంలో చెక్కులను అందజేయడం జరిగింది.శాసన సభ్యులు శ్రీ ఫైళ్ల శేఖర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వీరమళ్ల బాలేశ్వర్. సర్పంచ్ ఉలిపె మల్లేశం, ఎంపీటీసీ మోటె నరసింహ, ఉప సర్పంచ్ పొట్టోల పార్వతమ్మ మాజీ ఎంపీటీసీ ఉద్దగిరి భాస్కర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ మోటే లింగస్వామి,రైతు కో ఆర్డినేటర్ ఉద్దగిరి భరత్, వార్డు మెంబర్లు మోటే రాములు, ఉలిపే పాండు, అమరేందర్,శ్రీశైలం, యేట్టయ్య ,,శంకరయ్య, మల్లేశం, అంజయ్య, పరమేశ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల గడువు పొడిగింపు

నవతెలంగాణ -బీబీనగర్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రవేశం కోసం దరఖాస్తు గడువును ఈనెల 20వ తేదీ వరకు పొడిగించినట్లు పాఠశాల రీజనల్ కోఆర్డినేటర్ ఎన్ రజిని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశ పరీక్ష, ఏప్రిల్ 23న నిర్వహించినట్లు తెలిపారు.యువత ఆర్థికంగా ఎదగాలి: బీర్ల ఐలయ్య: నవ తెలంగాణ విలేకరి రాజాపేటబీ రాజపేట మండలం పొట్టి మర్రి చౌరస్తాలో చల్లూరు గ్రామానికి చెందిన నవీన్ శుక్రవారం అయ్యప్ప టిఫిన్ సెంటర్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య హాజరై టిఫిన్ సెంటర్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధి సాధించాలని కోరారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేందర్ గౌడ్, సుధాకర్ ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా విగ్రహాలు ప్రతిష్ఠిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ- బీబీనగర్

ప్రభుత్వ స్థలాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా విగ్రహాలను ప్రతిష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని బీబీనగర్ ఎస్సై సైదులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు,విగ్రహాల ప్రతిష్టకు జిల్లా కలెక్టర్ అనుమతులు మాత్రమే వర్తిస్తాయని పేర్కొన్నారు, తహసీల్దార్, గ్రామపంచాయతీ తీర్మానం, పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన అనుమతులు చెల్లవని పేర్కొన్నారు. జిల్లా పరిధిలో కొంతమంది ప్రభుత్వ స్థలంలో విగ్రహాలను పెట్టే ప్రయత్నం చేసినందున వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు.

వడగండ్ల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

నవతెలంగాణ-నల్లగొండ

జిల్లాలో కురిసిన వడగాండ్ల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం శుక్రవారం ఒక పట్టణంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కురిసిన అకాలవర్షంతో జిల్లాలోని నాంపల్లి మర్రిగూడ ప్రాంతాలలో రైతులు పండించిన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఆరుగాలాలు కష్టపడి అప్పులు తెచ్చి వరి పంటసాగు చేసిన రైతులకు పొట్టులకు వచ్చి కోసే సమయంలో రాళ్ల పడి వరిసేను పూర్తిగా దెబ్బతిందని పేర్కొన్నారు. ఈ ఏడాదిలో వరిపంటకు అగ్గి తెగులు వచ్చి తీవ్రంగా నష్టపోయారని, మళ్ళీ వడగాండ్ల వర్షం కురవడం మూల్గే నక్కపై తాటికాయ చందంగా రైతుల పరిస్థితి నెలకొందని తెలిపారు. అదేవిధంగా బత్తాయి నిమ్మ తోటలు రాళ్ల తాకిడికి పూర్తిగా నష్టపోయారని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పంట నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించి పంట నష్టం అంచన వేసి పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



సామూహిక అక్షరాభ్యాసం

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

మండల పరిధిలోని గోనియా తండా అంగన్‌వాడీ సెంటర్‌లో శుక్రవారం సర్పంచ్ సైదమ్మ స్వామి అధ్యక్షతన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ నిపున్‌కుమార్ పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రభుత్వం అందించే ఆరోగ్య లక్ష్మి కార్యక్రమాన్ని గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సైదులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశ వర్కర్ శాంతి, గ్రామ సిబ్బంది సక్రి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



కంటి చూపును మెరుగుపరచుకోవాలి

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కంటి చూపును మెరుగుపరుచకోవాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 29వ వార్డు లైన్ వాడలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకుని ఉచితంగా కళ్లద్దాలు పొందాలన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్, డీఎంహెచ్వో కొండలరావు, వార్డు కౌన్సిలర్ కొమ్ము నాగలక్ష్మి, 29వ వార్డు కౌన్సిలర్ వట్టిపల్లి పూజిత శ్రీనివాస్, మహిళ నాయకులు దుబ్బ రూప, తదితరులు పాల్గొన్నారు.



వధూవరులను ఆశీర్వదించిన భీల్యానాయక్

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండల పరిధిలో గల గొడకొండ్ల (వెంకటేశ్వర నగర్) గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త విజయలక్ష్మీ ఆగ్రో ఏజెన్సీ యజమాని వాస శ్రీనివాస్ లక్ష్మి కుమారుడు సందీప్-సాహితి లా వివాహ వేడుకలకు శుక్రవారం కాంగ్రెస్ నాయకులు కేతావత్ భీల్యానాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపీపీ భవాని పవన్‌కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంగిరేకుల గోవర్ధన్, ఆలంపల్లి శ్రీనివాస్, మాస బాస్కర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు వేలం ముగింపు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



రాజీవ్ స్వగృహ శ్రీ వల్లి టౌన్ షిప్ ఓపెన్ ప్లాట్ లు,పాక్షిక నిర్మాణ గృహాల కు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్‌లో నిర్వహించిన నాల్గవ విడత భౌతిక వేలం ప్రక్రియ రెండవ రోజూ ప్రజలు, ఉద్యోగుల నుండి విశేష స్పందన లభించింది. గురువారం ప్రారంభమైన రాజీవ్ స్వగృహ ఓపెన్ ప్లాట్‌లు,పాక్షిక నిర్మాణ గృహాల నాల్గవ విడత వేలంలో మొదటి రోజున ఔత్సాహికులు,ఉద్యోగులు పాల్గొని కొనుగోలు చేశారు. నార్కట్ పల్లి మండలం ఎల్లారెడ్డి గూడ గ్రామం లో మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎదురుగా వున్న శ్రీ వల్లి టౌన్ షిప్ లో ప్రభుత్వపరంగా విద్యుత్ సౌకర్యం, రహదారులు,డ్రైనేజీ మౌలిక వసతుల పనులు కల్పించ నున్నారు.ఇప్పటికే పనులు శర వేగంగా కొన సాగుతున్నాయి. నాల్గవ విడత వేలం నేటితో ముగియనుంది. ఔ త్సాహిక బిల్డర్ లు ఆసక్తి వున్న ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఇందులో భాగంగా రెండవ రోజూ శుక్రవారం షెడ్యూల్ ను అనుసరిస్తూ ఉదయం, మధ్యాహ్నం వేళలో వేలం జరిగింది. ఈ భౌతిక వేలం లో 38 ఓపెన్ ప్లాట్ లు,మూడు పాక్షిక గృహాల ను బిల్డర్ లు ,ఉద్యోగులు వేలం లో కొనుగోలు చేశారు. ఉదయాదిత్య భవన్ ఆవరణలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, బిల్డర్ ల నుండి ఈ.ఎం.డీ ధరావత్తు పది వేల రూపాయల డీ.డీ ని స్వీకరిస్తూ, టోకెన్లు, దరఖాస్తు ఫారాలు అందించేలా చర్యలు తీసుకున్నారు. కాగా శనివారం ఆఖరి రోజు నిర్వహించనున్న భౌతిక వేలం ప్రక్రియకు సకాలంలో బిల్డర్లు పాల్గొనాలని,ప్రభుత్వం కల్పిస్తున్న అరుదైన అవకాశం సద్వినియోగం చేసుకొని ఓపెన్ ప్లాట్ లు,గృహాలు వేలం లో స్వంతం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వినయ్ క్రిష్ణా రెడ్డి కోరారు. ఈ వేలంలో గృహ నిర్మాణ పీడీ రాజ్ కుమార్, సీపీఓ బాల శౌరి తదితరులు పాల్గొన్నారు.



సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలి

నవతెలంగాణ-కట్టంగూర్

గత 20 ఏళ్లుగా సెర్ఫ్ సంస్థలో పనిచేస్తున్న వీవోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని ఆ సంఘం మండల అధ్యక్షురాలు బండ నాగమణి డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం సెర్ఫ్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె శుక్రవారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తమకు సంస్థ గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, డ్రెస్ కోడ్, ఆరోగ్య భీమా కల్పించాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఆన్లైన్ విధానాన్ని తొలగించాలని కోరారు. ప్రభుత్వం తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాన్ని ఉధృతం చేయనున్నట్లు తెలిపారు. అనంతరం భిక్షాటన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి గద్దపాటి నగేష్,కోశాధికారి కంచర్ల సుజాత,ఉపాధ్యక్షురాలు పొడిచేటి సులోచన,ఎర్ర శైలజ,చేగోని నాగమణి, పబ్బు సరిత, శోభ, ధనమ్మ, శ్రీధర్ ఉన్నారు.



ఆర్మీ జవాన్ మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ -మోత్కూరు

అరుణాచల్ ప్రదేశ్ లో హెలికాప్టర్ ప్రమాదంలో యాదాద్రి జిల్లాకు చెందిన ఆర్మీ లెఫ్టినెంట్ కల్నల్ వినయ్ భానురెడ్డి మృతి పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ సంతాపం తెలిపారు. ఆర్మీ లెఫ్ట్ నెంట్ కల్నల్ వినయ్ భానురెడ్డి మృతి మృతి పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మోత్కూరు లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్య గిరి, నాయకులు చిలుకమర్రి బాబుచారి, ఎస్.రవి, అన్నందాసు మత్స్యగిరి, దొంతోజు సోమయ్య, బోడ భాస్కర్, బాలు తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్‌భారత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- ఆలేరురూరల్

తెల్ల రేషన్ కార్డు ఉన్న వారందరూ ఆయుష్మాన్ భారత్ కార్డు లు తీసుకోవచ్చని మందనపల్లి గ్రామ సర్పంచ్ కోటగిరి పాండరి అన్నారు. శుక్రవారం ఆలేరు మండలం లోని మందనపల్లి లో జరిగిన కార్యక్రమం లో కార్డు లను నమోదు చేయించామన్నారు. సెంటర్ నిర్వాహకులు పటేల్ వంశీ రెడ్డి ప్రజలకు సేవలందించడాన్ని అభినందించారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ జంపాల సత్యనారాయణ, శీలం రామకృష్ణ, సుంచు లోకేష్, రాజమణి, ఉట్కూరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం ఆవిష్కరణ

నవతెలంగాణ - భువనగిరి

స్థానిక రెడ్డి వాడలోని శ్రీ భవాని రామలింగేశ్వర శివాలయంలో శోభ కృత్ నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు ముఖ్యఅతిథిగా ఆలయ ప్రధాన పూజారి శ్రీనివాస శర్మ ,రాష్ట్ర ఉపాధ్యక్షుడు చందుపట్ల విశ్వేశ్వరరావు , జిల్లా అధ్యక్షులు ఆకవరం రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దానం రామేశ్వరరావు, బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ గౌరవ అధ్యక్షులు అక్షంతల కృష్ణమూర్తి పెద్దలు శ్రీరామ్మూర్తి పట్టణ అధ్యక్షులు పాలెం రామకృష్ణ రావు, కోశాధికారి మధుసూదన్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు చెట్లం చకిలం సురేందర్రావు, పట్టణ కార్యవర్గ సభ్యులు పాదరాజు శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ప్రేక్షకులను చైతన్య పరుస్తున్న నాటిక పోటీలు

- ఎనిమిదో రోజుకు చేరిన నాటికలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, సాంస్కృతిక కళా కేంద్రం సంయుక్త నిర్వహణలో జాతీయస్థాయి పద్య నాటక సాంఘిక నాటిక పోటీలు లో భాగంగా శుక్రవారం 8వ రోజుకు చేరుకున్నాయి. తెలంగాణ రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య సహాయ కార్యదర్శి ధర్మోరి వెంకటేశ్వర్లు, ఆదాయపు పన్ను అధికారి మోహన్ లింగబత్తుల, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆఫ్ అధ్యక్షులు పరిమి రామావతారం జ్యోతి ప్రజ్వలన చేశారు. చైతన్య కళాభారతి కరీంనగర్ వారిచే లి"చీకటి పువ్వు"లి సాంఘిక నాటిక, శ్యామలాంబ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ గరివిడి విజయనగరం వారిచే "ఆదికవి నన్నయ"లి పద్య నాటకం, రసఝురి, పొన్నూరు గుంటూరు వారిచే లి"గుర్తుతెలియని శవం"లి సాంఘిక నాటిక ప్రదర్శనలు చేశారు. గత వారం రోజులుగా జరుగుతున్న పోటీలు ప్రేక్షకులకు ఆకట్టుకుంటున్నాయి.